మీనా గ్లూకోజ్ బిస్కెట్లు
GLUCOSE with BISCUITS
MEENA GLUCOSE milk BISCUITS
తేనీటి తరువాత మీ పిల్లలకు మీనా గ్లూకోజ్ బిస్కెట్లు పెట్టండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ESTD. 1921
P.S. బ్రాండ్ తారపావిన్స్
100% స్యూరంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు మీకు కావలసిన సైజులలో లభించును
పెమపోతుల సూర్యనారాయణరావు అండ్ సన్స్
ఫోన్ నెం 135 నిడదవోలు పశ్చిమగోదావరి జిల్లా
పట్టీలేరు చాపలు, బాంబు ఫిరిక్సు, టెంపాస
వాడితే మంచం గుడ్డలు, లారీ పగ్గములు లభించును

NDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment— హైదరాబాదు — శుక్రవారం — 23-7-82 — సంపుటం: 69 — సంచిక: 112 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

లెబనాన్‌లో ఇస్రాయిల్ ఆరుకట్టుకు భారత్ హానిక

న్యూఢిల్లీ, జూలై 22:

లెబనాన్‌పై ఇస్రాయిల్ దురాక్రమణ అంతమొందించడానికి భారతదేశం అనేక విధాలుగా చొరవ తీసుకున్నదని, మనం తీసుకోదగిన ఇతర చర్యలగురించి నిరంతరం ఆలోచిస్తూనే వున్నామని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గురువారం లోక్‌సభలో తెల్పారు.

లెబనాన్ పరిస్థితిపై సి. పి. ఐ. సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రారంభించిన చర్చ మూడున్నర గంటలపాటు జరిగింది. చర్చకు శ్రీ పి. వి. సమాధానమిచ్చారు.

భారతదేశం స్వయంగానూ, విభిన్న ఉద్యమాలలో భాగంగానూ లెబనాన్ పరిస్థితికి రాజకీయపరిష్కారం కనుగొనేందుకు చేసిన ప్రయత్నాలను శ్రీ పి. వి. సభకు వివరించారు.

ఆ ప్రాంతంలో శాంతి నెలకొనాలంటే వెంటనే కాల్పుల విరమణ, ఇస్రాయిల్ దళాల ఉపసంహరణ జరగాలి. ఇస్రాయిల్ దురాక్రమణవల్ల ప్రపంచ శాంతికే ప్రమాదం ఏర్పడింది. ఇది తృతీయ ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు—అని శ్రీ పి.వి. నరసింహారావు చెప్పారు.

పాలస్తీనా విమోచనా సంస్థకూ, పాలస్తీనా ప్రజల ఆకాంక్షలకు భారతీయులందరూ మద్దతు ఇస్తున్నారు. అని ఆయన ప్రకటించినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఈ నెల లోమ్మిదిన లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధీ లెబనాన్ పరిస్థితి గురించి చేసిన ప్రకటనను శ్రీ పి.వి. సమాధానంలో ఎదే ఎదే పేర్కొన్నారు. ఆ పెరికా, సోవియట్ యూనియన్, ప్రాన్సు అధ్యక్షులతో శ్రీమతి గాంధీ ఈ వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు చర్చిస్తునే వున్నారని ఆయన అన్నారు.

భారతదేశం గ్రేకొన్న వైఖరిలో కొత్త ఏమీ లేదని, 1948 సం॥ లో ఇజ్రాయెల్ నెలకొంటున్నపుడే భారతదేశం తన అనుమానాలను వ్యక్తం చేసిందని విదేశాంగమంత్రి అన్నారు. భారతదేశం భయాలు నిజమని రుజువయినాయని, అనాటినుంచీ ఆ ప్రాంతములో ఏర్పడిన అస్థిరతకు ఈనాటికీ ముగింపు కన్పించడం లేదని ఆయన చెప్పారు.

తమ పాలస్తీనా వికోసియా విభిన్న దేశాల మంత్రుల సమావేశం, లెబనాన్‌లో పరిస్థితి పరిశీలనకు తొమ్మిది మందితో కూడిన ఒక బృందాన్ని నియమించిందని, ఒక విమానాన్ని కూడా సిద్ధంగా వుంచారని, అయితే ఒక రోజంతా ఎదురుచూసినా లెబనాన్ ప్రభుత్వంనుంచి సమాధానం రాలేదని, అక్కడి పరిస్థితిబట్టి లెబనాన్ ప్రభుత్వం ఇందుకు అంగీకరించకపోవడం సహజమేనని శ్రీ నరసింహారావు వివరించారు.

బొంబాయిలోని ఇజ్రాయెల్ కాన్సులేట్ మూసివేయాలనే డిమాండ్ గురించి ప్రస్తావిస్తూ, ఇది పెద్దవిషయం కాదని, ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

గురువారంనాడు లోక్‌సభలో జరిగిన చర్చలో వివిధపక్షాల సభ్యులు లెబనాన్‌పై ఇజ్రాయెలి దురాక్రమణను తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెలిను పక్షపాతిస్తున్నందుకు వారు అమెరికాను తీవ్రంగా విమర్శించారు.

ప్రధాని వచ్చేవారం జరపనున్న అమెరికా పర్యటన రద్దుచేసుకోవాలని లోక్‌సభలో సి. పి. ఎం. సభ్యుడు శ్రీ సత్యసాధన్ చక్రవర్తి డిమాండ్ చేశారు.

భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ వాజ్‌పేయి ఈ చర్చలో ఏకీభవించలేదు. లెబనాన్ విషయంలో సరైన పద్ధతిలో వ్యవహరించవలసిందిగా అమెరికా అధ్యక్షునికి సత్వచెప్పాలని ఆయన ప్రధానిని కోరారు. పాలస్తీనా సమస్య పరిష్కారమయేవరకూ పశ్చిమాసియాలో పరిస్థితి కుదుటపడదని ఆయన అన్నారు.

అరబ్ దేశాలమధ్య ఐక్యతలేనందున ఆ దేశం ఉగిసలాట ధోరణి అవలంబిస్తున్నందున, విభిన్న దేశాలు, ముఖ్యంగా భారతదేశం క్రియాశీలకమైన పాత్ర నిర్వహించవలసివున్నదని సి.పి.ఐ. సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా చర్చప్రారంభిస్తూ కోరారు.

పశ్చిమ బీరుట్‌పై విమాన దాడులు

బెరూతలెం జూలై 22

ఇస్రాయెలీ వాయుసేన, ఎఫ్-16 విమానాలు ఎర్రేమ బీరుట్‌లోని పాలస్తీనాస్థావరాలపై దాడులు జరిపి బాంబులు వేశాయి

బెకాయలోని సిరియా గెరిల్లాస్థావరాలపై కూడా బాంబులు వేశాయి. వీటికి విస్తృతంగా ఇస్రాయిలీ బాంబులు, శతఘ్నులు కూడా బాంబుల వర్షం కురిపించాయి.

సిరియా దళాలు, గెరిల్లాలు యుద్ధవిరమణను ఉల్లంఘించి ఐదుగురు ఇస్రాయిలీ సైనికులను హతమార్చినందుకు ప్రతీకారంగా ఇస్రాయిలి ఈ దాడులను జరిపింది.

పశ్చిమ బీరుట్‌పై ఇస్రాయిల్ విమానాలు దాడులు జరుపడం నెలలో యిదిమొదటిసారి గెరిల్లాలు విమానాలపై కాల్పులు జరిపారు కాని ప్రాణనష్టం లేకపోయింది.

ఇస్రాయిల్ విమానాలు వదేసి పడుసల్లో పెల్లి బాంబులు వేశాయి.

పాలస్తీనా గెరిల్లాల ఉపసంహరణకు అంతర్జాతీయ పరిష్కారం త్వరలో కుదురుతుందనే ఆశాభావాన్ని గెరిల్లాలు వెల్లడించారు.

యుద్ధ విరమణ

టెల్‌అవీవ్, జూలై 22

సిరియా దళాలతో యుద్ధవిరమణను ఇస్రాయిలి ఏకపక్షంగా ప్రకటించింది.

రాష్ట్రపతికి రజిత ఫలకం బహూకృతి

న్యూఢిల్లీ, జూలై 22

తమ మంత్రి మండలి తరపున ప్రధాని శ్రీమతి గాంధి పదవీవిరమణ చేస్తున్న రాష్ట్రపతి శ్రీ నీలంసంజీవ రెడ్డికి గవర్నర్ మాళ్ళ యిక్కడ హైదరాబాద్ హౌస్‌లో ఒక రజిత ఫలకాన్ని బహూకరించారు.

రాష్ట్రపతి దంపతులకు కేంద్ర మంత్రి మండలి యిచ్చిన విందులో ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా, ఆయన భార్య రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ జైల్‌సింగ్, ఆయన కుమార్తె పాల్గొన్నారు.

లోక్‌సభ సభ్యత్వానికి జైల్‌సింగ్ రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 22:

భారత ఏడవ రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ జైల్‌సింగ్ లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఆయన రాజీనామాను నేటి మధ్యాహ్నం నుండి ఆమోదించినట్లు లోక్‌సభ సభాపతి శ్రీ బక్కర్ ప్రకటించారు.

శ్రీ జైల్‌సింగ్ ఆదివారం ఉదయం రాష్ట్రపతిగా పదవీ స్వీకారం చేస్తారు.

స్టేట్‌బాంక్ కాలనీపై బందిపోట్ల దాడి

హైదరాబాద్, జూలై 22:

తిరుపతికి 4 కిలోమీటర్ల దూరంలోని స్టేట్‌బాంక్‌కాలనీలో నేటి తెల్లవారుజామున ఏడుగురు బందిపోటుదొంగలు ఏడు ఇళ్ళవారిపై దాడి జరిపారు, కత్తులు, కర్రలు, రాళ్ళు తీసుకవెళ్ళిన బందిపోటు దొంగలు 24 ఏండ్ల వ్యక్తిని ఒకరిని కత్తితో పొడిచిదండాపాలు మరో 9 మందిని గాయపరచారు. ఆ 9మందికి నెత్తురుకారే గాయాలయ్యాయి.

మొత్తం రు 60 వేలు విలువ చీరే బంగారు. వెండి. నగదు దోచుకొని బందిపోటు దొంగలు పారిపోయారని పోలీసులు చెప్పారు.

కోర్టు ధిక్కారం కేసు: పవిత్రన్‌కు రు. 100 జరిమానా

(రిగ్రెట్ కరస్పాండెంట్)

హైదరాబాదు, జూలై 22:

హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, హౌసింగ్ కమీషనర్ శ్రీ వి. పవిత్రన్‌కు కోర్టుధిక్కార నేరం క్రింద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రు. 100 జరిమానా విధించింది.

ఇలాంటి చర్యలను యికమీదట పునరావృతం కావద్దని అభిప్రాయంతో తాము ఈ జరిమానా విధిస్తున్నట్లు న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేశ్వరి అన్నారు.

కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినట్లు కోర్టువారు భావిస్తే దేశరతుగా క్షమాపణ చెబుతున్నామని శ్రీ పవిత్రన్ అన్నప్పటికీ వ్యాయమూర్తి ఆ క్షమాపణను అంగీకరించలేదు.

క్షమాపణ హృదయపూర్వకంగా చెప్పినట్లుగానీ, సంతృప్తికరంగాగానీ కనిపించడంలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

కేసు వివరాలు:

చికడపల్లిలోని బాగ్‌లింగంపల్లి ప్రాంతంలో గల వాటుగున్నర ఎకరాల భూమిని పీపుల్స్ కో ఆపరేటివ్ హౌసింగు సొసైటీకి బదిలీ చేయవలసిందిగా హౌసింగు బోర్డును ప్రభుత్వం ఒక జి.ఓ ద్వారా ఆదేశించింది.

ఆయనప్పటికీ ఆక్కడి గృహనిర్మాణానికి హౌసింగ్ బోర్డు సన్నాహాలు ప్రారంభించడంతో సొసైటీవారు కోర్టుకు వెళ్ళారు. అందుమీదట ఆ 4½ ఎకరాల ప్రాంతంలో పునాదులు త్రవ్వవద్దనీ, ఎలాంటి నిర్మాణ కార్యక్రమాలూజరుగవలదనీ కోర్టువారు హౌసింగ్ బోర్డును ఆదేశించారు.

కోర్టు ఉత్తర్వులను లోపరాజని హౌసింగ్ బోర్డు నిర్మాణ కార్యక్రమానికి పూనుకోవటంలో సొసైటీవారు ఇది కోర్టుధిక్కారమే కాగలదని హైకోర్టుకు వెళ్లారు. కోర్టుఉత్తర్వులో 4½ ఎకరాలకు ఎల్లలు నిర్వచించబడలేదని శ్రీ పవిత్రన్ చేసిన వాదాన్ని న్యాయమూర్తి తిరస్కరించారు.

ఏవ ఒక భూపాలికి వచ్చింది కాబట్టి కోర్టు ఉత్తర్వులు అమలు జరుపవలసి వుంటుందని కోర్టువారు తెలిపారు.

నిజంగా కోర్టుఎదల గౌరవం వుంటే పనిని విలువుచేసి కోర్టు ఉత్తర్వును పరిశీలించమని కోర్టు వారిని కోరివుండవలసిందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.



కేంద్రసిబ్బందికి మరో వాయిదా డి.ఏ.

న్యూఢిల్లీ, జూలై 22:

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 1982 ఏప్రిల్ 1 నుండి మరో వాయిదా కరువుభత్యం చెల్లింపునకు త్వరలోనే ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ లోక్‌సభలో ప్రకటించారు.

ఈ వాయిదా డి. ఏ. చెల్లించడానికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు. 64.17 కోట్ల పూర్తి సంవత్సరంలో రు. 70 కోట్లు ప్రభుత్వానికి ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

ఈ ఏడాది జనవరిలో సగటు సూచీ 440 వుందనీ, జనవరి నుండి ఉద్యోగులకు వెనుకటి వాయిదా డి. ఏ. మంజూరు చేయడం జరిగిందనీ, మార్చి ఆఖరున సగటు సూచీ 450.99 కి పెరిగిందనీ, 8 పాయింట్లు పెరిగినప్పుడల్లా వాయిదా డి. ఏ. లు మంజూరు చేయడం జరిగిందని శ్రీ ముఖర్జీ వివరించారు.

ఈ ఏడాది ఏప్రిల్‌నుండి పింఛను దారులకు, కుటుంబ పింఛనుదారులకు రావలసిన డి. ఏ.ను కూడా చెల్లించవలసిందిగా ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేస్తుందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఇదివల్ల వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు 5.50 కోట్ల పూర్తి సంవత్సరంలో రు. 6 కోట్లు ప్రభుత్వానికి ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

రాజ్యసభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కోడియాబాబా ఇలాంటి ప్రకటనే చేశారు.

వంశధార ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి చర్యలు: భవనం హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 22:

వంశధార ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి ఇప్పుడే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్‌రాం గురువారం శాసనసభలో హామీ ఇచ్చారు. రెండవదశ కోసం తక్షణం రు.50 లక్షలు విడుదల చేస్తామని సభలో 329 వ నిబంధన కింద జరిగిన చర్చకు సమాధానంగా ఆయన చెప్పారు.

వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో అర్హులకన్నీ తొలగిస్తామని, ఒరిస్సా ప్రభుత్వ అధ్యంతరాలపై కేంద్రంతోను ఒరిస్సా ముఖ్యమంత్రితోను చర్చించి, ఒక పరిష్కారం రూపొందిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టువల్ల ఒరిస్సాలో వేయికరాలభూమి నీట మునిగిపోతుంది.

వంశధార మొదటిదశలోని గొట్టా రిజర్వాయర్‌నుంచి లోలెవల్ కుడి కాలువ నిర్మాణానికి త్వరలో ఒక కోటి 20 లక్షలు రూపాయలు విడుదల చేస్తామని చెప్పారు.

వంశధార రెండవదశ నిర్మాణం ఇప్పుడే చేపట్టడానికి ప్రణాళికా సంఘం ఆమోదం లేదని అన్నారు.

శ్రీకాకుళంజిల్లాలోని 14 తాలూకాలలో 12 తాలూకాలకు పేద్యపు నీటి వసతి కల్పించే వంశధార ప్రాజెక్టుకు అనేకమంది మంత్రులు అనేకసార్లు హామీలు చేశారని, కాని పని జరగలేదని లోక్‌దళ్ నాయకుడు శ్రీ గొతు లచ్చన్న విమర్శించారు. మొదట చేపట్టవలసిన పనులు చివర, చివర చేయడం వల్లనివి ముందుగా చేపట్టడంవల్ల జిల్లాకు ఒకవంక వరదప్రమాదం ఏర్పడిందని ఆయనకట్టకు హరోవంక నీరు లేదని ఆయన చెప్పారు.

వంశధార వరదకం గురించి ఏర్పాటు చేసిన శాసనసభ్యుల సమావేశానికి మంత్రి శ్రీ తులసీదాసు రాలేదని లోక్‌దళ్ సభ్యుడు శ్రీ తి. నారాయణస్వామి ఏర్పాటు చేశారు. 1985-86 కల్లా ప్రాజెక్టు పూర్తయ్యేట్లు చూడాలని మార్క్సిస్టువాదం నాయకుడు శ్రీ పి. సుందరయ్య సూచించారు. ఈ వరదకానికి ఈ ఏడాది బడ్జెట్‌లో రు 15కోట్లు కేటాయించాలని శ్రీ ఎం. ఓంకార్ (మార్క్సిస్టు) శ్రీ వద్దే శోభనాద్రీశ్వరరావు (లో) కోరారు.

ప్రైమరీ స్కూలు పేద విద్యార్థులకు దన సహాయానికి ప్రభుత్వ యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

ప్రాథమిక పాఠశాలలకు వచ్చే నిరుపేద పిల్లలకు రొక్కంలేదా పేద సహాయం చేసే విషయం ప్రభుత్వ యోచనలో వున్నట్లు విద్యాశాఖమంత్రి శ్రీ కె. కేశవరావు తెలిపారు.

1981వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ విద్య (సవరణ) బిల్లుపై గురువారం శాసనసభలో జరిగిన చర్చకు విద్యామంత్రి సమాధానమిస్తూ, ఇంటర్మీడియెట్ బోర్డులో శాసనసభ్యులను నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ బోర్డులో శాసనసభ్యులను పెడితే రాజకీయాలు వస్తాయన్న కొందరు సభ్యుల వాదనను మంత్రి తోసిపుచ్చారు.

ఇంటర్మీడియట్ స్థాయిలో వృత్తి శిక్షణా కోర్సులను పటిష్టం చేయడానికి కమిటీల సంయోగాన్ని నియమించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 43 రకాల కోర్సులు ఉన్నాయనీ, వ్యవసాయానికి సంబంధించిన మరో ఏడు కోర్సులను ప్రవేశ పెడుతున్నామని మంత్రి చెప్పారు. వృత్తిశిక్షణ కోర్సులలో ఇంటర్ పాస్ అయిన వారికి ఉన్నత విద్యలో ప్రవేశం దొరకలేదని మంత్రి తెలిపారు.

బదిలీలకు, ప్రమోషన్లకు విద్యాశాఖను మీరు ఎంత దూరంగా ఉంచితారో అప్పుడే విద్యా విధానంలో సంస్కరణలు జరుగుతాయని శ్రీ కేశవరావు సభ్యుల మన్నించి అన్నారు.

బిలుపై శ్రీ కొరటాల సత్యనారాయణ చర్చను ప్రారంభిస్తూ, ఇంటర్ స్థాయిలో వృత్తివిద్య కోర్సులు పాస్ అయిన వారిపరిస్థితి అటు ఉద్యోగం పొందలేకుండా ఇటు ఉన్నత విద్య అభ్యసించడానికి వీలులేకుండా రెంటికీ చెడ్డ రేవడ చందంగా ఉన్నదన్నారు. ఉపాధికి అనువైన వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టాలన్నారు. ఇంటర్ లోపలే విధాన నిర్ణయాలను, పనుల మంచి చెడ్డలను సమీక్షించేందుకు శాసనసభ మండలి సభ్యులకు స్థానం కల్పించాలని సూచించారు.

బోర్డులో శాసన సభ్యులను చేర్చరాదని శ్రీ వద్దే రంగారావు అన్నారు. బాధ్యతగల వ్యక్తులతో బోర్డును పునర్వ్యవస్థీకరించాలని కోరారు. ఉన్నతపాఠశాలను స్వయంగా తెలుసుకునేందుకు మంత్రి అయ్యాక ఎన్నోపాఠశాలలు, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారని ఆయన మంత్రిని అడిగారు.

సభ్యులడిగిన్నట్టుగా మంత్రి వివరణ లేదనీ ఇంతకా అరణ్యరోదనగా ఉందనీ మంత్రి ఇష్టంలేని బలవంతపు కారుపరం చేస్తున్నారని శ్రీ వద్దే శోభనాద్రి అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ కేశవరావుకు కాని మార్చుమని మంత్రే పిటీషన్ పెట్టుకొన్నారని ఆయన అన్నారు. ఇంటర్మీడియెట్ స్థాయిలో వ్యవసాయ ప్రాతిపదికపైగల కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు.

శ్రీ పి జనార్దనరెడ్డి ప్రాథమిక విద్యకు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేయాలని, ఈ విద్యకు బడ్జెట్ కేటాయింపు చాలా తక్కువని అన్నారు. సింగరేణి కాలరీస్ (రామకృష్ణాపురం) లో 20 వేలమంది కార్మికులు ఉండగా వారి పిల్లలకు కె జి లో 38 సీట్లు 1 వ తరగతిలో 36 సీట్లు ఈ ఏడాది ఇస్తామని ప్రభుత్వం చెప్పినట్లు ఆయన చెప్పారు. ఉన్నత పాఠశాల స్థాయిలో వృత్తివిద్యాకోర్సులు ప్రవేశపెట్టాలన్నారు

విద్యాసంస్థలలో సిబ్బంది వసతిగృహాలు లేకపోతే విద్య ప్రమాణాలు ఎలా పెరుగుతాయని శ్రీ పూల సుబ్బయ్య ప్రశ్నించారు.

మంత్రి సమాధానం అనంతరం బిల్లును శాసనసభ ఆమోదించింది.

చర్చలో శ్రీయుతులు టి. మీనేందర్ రావు, కె. వెంకట్రామయ్య, ఎస్. ఆంధ్రమోళి ప్రభృతులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీల నిషేధం

హైదరాబాద్, జూలై 22

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లు అధ్వర్యంలోని స్కూళ్ళలో పనిచేసే టీచర్ల బదిలీలను రాష్ట్రప్రభుత్వం నిషేధించిందని పంచాయతీరాజ్ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

వెంటనే అమలులోకి వచ్చిన ఈ నిషేధం వర్తమాన విద్యా సంవత్సరం ఆఖరువరకు, అనగా 1983 ఏప్రిల్ 30 తరకు అమలులో వుంటుంది.

స్కూళ్ళు సక్రమంగా పనిచేసేటట్టు చూసేందుకు టీచర్ల బదిలీలను నిషేధించడం, జరిగింది. అయితే క్రమశిక్షణారాహిత్య తీసుకున్న సందర్భంలో లేదా ప్రమోషన్ పైన, లేదా మిగులుగా ఉన్న పోస్టులను పునఃపర్యటాలు చేసినవలిలంగా, రెండు జిల్లాపరిషత్‌ల అధ్యక్షులు అంగీకరించినప్పుడు "పరస్పరం" ప్రాతిపదికన రెండు జిల్లాల మధ్య టీచర్ల బదిలీలకు ఈ నిషేధం వర్తించదు.

చరణ్‌సింగ్‌కు దేవీలాల్ సమాధానం

న్యూఢిల్లీ, జూలై 22:

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని తాను సోమవారం రహస్యంగా కలుసుకొని మాట్లాడలేదని హర్యానా లోక్‌దళ్ నాయకుడు శ్రీ దేవీలాల్ ఇచ్చిన సమాధానాన్ని లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ అంగీకరించారు.

శ్రీ చరణ్‌సింగ్ జారీ చేసిన సస్పెన్షన్, షోకాజ్ నోటీసుకు శ్రీ దేవీలాల్ సమాధాన మిచ్చారు. అయితే పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తనను సస్పెండ్ చేసేముందు సరయిన దర్యాప్తు జరపలేదని శ్రీ దేవీలాల్ తన సమాధానంలో చేసిన విమర్శను శ్రీ చరణ్‌సింగ్ లేపివుచ్చారు.

శ్రీమతి గాంధీ, శ్రీ దేవీలాల్ మధ్య రహస్య సమావేశం ఏదీ జరగలేదని ప్రధాని కార్యాలయం కూడా గురువారం ప్రకటనలో స్పష్టంచేసింది.

లోక్‌దళ్ కార్యదర్శి, శ్రీ దేవీలాల్ ప్రత్యర్థి శ్రీ సత్యపాల్‌మాలిక్ దీనిపై ఒక ప్రకటనచేస్తూ, ప్రధాని కార్యాలయం పవిత్రతనుకాపాడి ఈ ప్రకటన చేయడమే, అదొక శక్తికి నిదర్శనమని అన్నారు. శ్రీ దేవీలాల్‌ను రక్షించేందుకు ప్రధాని కార్యాలయం ప్రయత్నిస్తున్నదని ఆయనఆరోపించారు.

శ్రీ దేవీలాల్ శ్రీ చరణ్‌సింగ్‌కు వ్రాసిన లేఖలు శ్రీ సత్యపాల్‌మాలిక్ కాంగ్రెస్ (ఐ) ఏజెంటుగా పనిచేస్తున్నారని నిందించారు.

అస్సాంలో రాష్ట్రపతి పాలన పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 22:

అస్సాంలో రాష్ట్రపతి పాలన మరో ఆరునెలలు పొడిగించేందుకు ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

రు. 200 కోట్లకు రైల్వేశాఖ అనుబంధ పద్దులు

న్యూఢిల్లీ, జూలై 22:

1982-83 సంవత్సరానికి రు. 200.52 కోట్ల మేరకు అనుబంధ పద్దులను రైల్వేమంత్రి శ్రీ పి.సి. సేథి గురువారం లోక్‌సభకు సమర్పించారు. ఈ ఏడాది అనుకున్న లక్ష్యం 2 కోట్ల 30 లక్షల ఉన్నదనుగాక అదనంగా 50 లక్షల ఉన్నుల వరకు రవాణాకు కొత్త పద్దులవల్ల వీలు కల్గుతుందని ఆయన చెప్పారు.

రు. 200.52 కోట్లకో రూ. 198 60 కోట్లు అదనపు రవాణాకు కావలసిన కొన్ని సదుపాయాలు అమర్చేందుకే ఖర్చు చేస్తాయి.

కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు వీలులేని వ్యూహం: వెంకట్రామ్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

శాసనసభ నియోజక వర్గం నుండి శాసన మండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) పార్టీ పోటీ చేసున్న 9 స్థానాలు గెలుచుకోవానికి వ్యూహాన్ని రూపొందించినట్లు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ బుధవారం ఉదయం ఇక్కడ చెప్పారు.

న్యూఢిల్లీలో అధిష్ఠాన వర్గంలో చర్చలు జరిపి ముఖ్యమంత్రి యితర ఉదయం ఇక్కడకు తిరిగివచ్చిన వెంటనే పత్రికావిలేకరులతో మాటాడుతూ శాసన సభలో మంగళవారం తమకు ఏ ఏవీ లేనందున న్యూఢిల్లీ వెళ్ళారుని అన్నారు.

ఢిల్లీలో తాము ఎ.ఐ.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూపనార్, పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజీవ్ గాంధీ తోను చర్చలు జరిపినట్లు శ్రీ వెంకట్రామ్ తెల్పారు. శాసన మండలి ఎన్నికల్లో "క్రాస్" వోటింగ్ జరగకుండా వివారించేందుకు వ్యూహం రూపొందించ బడింది ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్(ఐ) అభ్యర్థులకు కేటాయించబడిన వోటర్ల (లెజిస్లేటర్లు) జాబితా తాము ఢిల్లీ తీసుకువెళ్ళ లేదని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

ఢిల్లీలో తాము కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కేదార్ పాండేలో పంచాదాన, పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశ గురించి చర్చించి రాష్ట్రంలో పర్యటించవలసిందిగా ఆయన్ను ఆహ్వానించామని ముఖ్యమంత్రి చెప్పారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున శ్రీ కేదార్ పాండే ఆగస్టు 7, 8 తేదీల్లో రాష్ట్రానికి రావడానికి సమ్మతించారని, ఆయన వంశధార ప్రాజెక్టు, రాష్ట్రంలోని కొన్ని ఇతర నీటిపారుదల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చిస్తారని శ్రీ వెంకట్రామ్ తెల్పారు.

వంశధార ప్రాజెక్టు చర్చలలో పాల్గొనవలసిందిగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్‌ను కూడా తాము ఆహ్వానించినట్లు శ్రీ వెంకట్రామ్ తెలియజేశారు.

బారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి. తివారీని కల్సుకొని, మెదక్ జిల్లాలో చిక్కుర ఫౌండరీ స్థాపన, తెలంగాణా జిల్లాలో చిక్కుర పరిశ్రమ అభివృద్ధి గురించి చర్చించారని ముఖ్యమంత్రి తెల్పారు.

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి గురించి కేంద్ర నాయకులతో చర్చించారని, శ్రీ వెంకట్రామ్ తెల్పారు.

శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) పార్టీ 9 స్థానాలు గెలుచుకునే రీతిగా, పకడ్బందీగా ఎన్నికలు చేస్తున్నట్లు శ్రీ వెంకట్రామ్ వివరించారు.

ప్రభుత్వ ఖనిజజల సంపద మహిమ!

వ్రంట్, జూలై 22:

సోవియట్ మధ్యఆసియా రిపబ్లిక్ కిర్గిజియాలో భూగర్భజలం అనేక కార్డియోవాస్క్యులర్ న్యూరోలాజికల్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ వ్యాధులను నయం చేయగలదని నిర్ధారణ అయింది సోవియట్ జలశాస్త్రవేత్తలు తమ "ఊటలు" ఇరవై-ఇరవై రకాలున్నాయని వెంట ఉన్నట్లు తెలియజేస్తూ ఖనిజజలం ఆపాదించలేకపోయిందని చెప్పారు పైగా కిర్గిజియాలోని ఆరోగ్య కేంద్రాల నీటి అవసరాలు కూడా తీరుస్తుంది. కజక్ రిపబ్లిక్ అవసరాలు కూడా తీర్చగలదు.

కిర్గిజియా ఎగువ ప్రాంతంలో ఇలాంటి ఊటలు 100కి పైగా కనుగొనబడినవి. భూగర్భపరిశోధనలు నీటిలో నిండి వున్నాయి కాబట్టి ఎరిస్థితులు కూడా అనుకూలమయినవి ఏటా 2 లక్షల మందివేసవి విహారయాత్రికులకు నీటి అవసరాలు తీరుస్తున్నాయి. ఆరోగ్య విశ్రాంతి కేంద్రం స్థానపరుడు కూడా వీలుకలిగింది.

ముద్దిచ్చిన తెలివిలేని

రాజవంశానికి చెందిన పల్లాపినీపీ ఆనే ఆడికి పేపలంటే తగనిజాతి. అందుకే వారికి తన పెదవులు విరాళంగా ఇచ్చింది.

కడుపుకాలేవారు అసేం చేసుకుంటారు అనుకోవద్దు. ఆడిద తన పెదవుల్ని పెట్టుబడిగా పెట్టి, డబ్బు సంపాదించి బిడ్డ పేదలకు విరాళంగా ఇచ్చింది.

పల్లాపినీపీ వో సామంత రాజుగారి భార్య. ఎవరైనా సరే తనకు వో సారి ముద్దు పెట్టుదోవద్దునని. ఎక్కువ ధర చెల్లించి వారికి ఈ అమూల్య అవకాశం కలిగిస్తుందని ప్రకటించి ఆడిద ప్రసంధాన్ని ఆశ్చర్యంలో ముంచింది.

ప్రతిటన్ కోటీశ్వరుడు దొకాయన 1000 పౌన్లు (18 వేల రూపాయలు) ఇచ్చి అమెను 1869 లో వివాహం జరగాలి. ఇజ్రాయెల్ దురాక్రమణవల్ల ప్రపంచ శాంతికే ప్రమాదం ఏర్పడింది. ఇది

రూ. 70 వేల స్థిరాస్తి పాత SSLC చదివి భార్య చనిపోయి, పిల్లలులేని, 35 సం. వుండి యువకునకు 2వ వివాహమునకు 20 సం. పైన రెడ్డి యువతి కావలెను. బాక్స్ నం.636,C/o ఆంధ్రపత్రిక,విజయవాడ-3

వింత స్వయంవరం

జయపూర్, జులై 22:

రాజస్థాన్ లోని ఆరావళి పర్వత శ్రేణుల్లో ఒక ప్రాంతమది. అక్కడ భిమాలా బేగోరియా జాతికి చెందిన పెళ్ళికాని ఆడవారు సామూహిక వాయ్యంచేస్తూ తమ జీవిత భాగస్వామిని ఎన్నుకుంటారు.

వాయ్యం పూర్తయ్యాక యువకుడు తన ప్రేయసిని లాక్కొని తనింటికి తీసుకుపోతాడు. మరుసటి రోజు ఆ యువతి అంగీకారంతో పెళ్ళి చేసుకుంటాడు ఆ యువకుడు. పాళీ జిల్లాలోని జాతీ ప్రాంతంలో గ్రామస్థులు పానకుంపట్లలో ఈ సామూహిక నృత్యం ఏర్పాటుచేస్తుంది. తల్లిదండ్రులు పెళ్ళికాని తమకూతుళ్ళను, కొడుకులను ఈ నృత్యంలో పాల్గొనవలసిందిగా కోరుతారు. అంతేగాక ప్రోత్సహిస్తారు.

యువతులు తమ ప్రేమికుడ్ని ఆకర్షించేందుకు రంగు రంగుల దుస్తులు ధరించి మొహానికి సువాసన గల ఆకు ఎవరుమ పూసుకుంటారు. ఈ సువాసన వల్ల తమ వెపు ప్రేమికులు సమ్మోహితులవుతారని భావిస్తారు.

సామూహికనాట్యం ముగిశాక యువకుడు తాను ఇష్టపడిన అమ్మాయిని లాక్కొని తన యింటికిపోతాడు. తర్వాత మరుసటిరోజు ఉదయం వివాహ వ్రస్తావన తెస్తాడు. ఒకవేళ వివాహానికి అమ్మాయి అంగీకరించకపోతే ఆయువకుడో లేక అతని తల్లిదండ్రులో పంచాయితీ ఎదుట జుల్మానా చెల్లించి అమ్మాయిని వొదిలేస్తారు.

చాలాకాలం నుండి వీరిలో ఈ పద్ధతి వస్తోంది. అయితే ఈవ్యత్యాసం వివాహితులు మాత్రం పాల్గొనరు. (హి.స)

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

మెహ్సానా, జులై 22:

ఇక్కడ నివిలి ఆస్పత్రిలో ఒక స్త్రీ ఒకే కాన్పులో ముగ్గురు శిశువులను ప్రసవించింది. వీరు ముగ్గురూ మగ శిశువులు.

వీరు బాగా ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వీరిలో ఇద్దరి బరువు ఒక్కొక్క కిలో గ్రాములు మరో శిశువు బరువు ఒక కిలో గ్రాము.

పర్చూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc No. 72/82 A1 Dated 20-7-82

ప్రకాశంజిల్లా, పర్చూరుతాలూకా, పర్చూరు గ్రామ పంచాయతీకి ఈక్రింద తెలుపబడిన ఆర్టికల్స్ సప్లయి చేయుటకు మరియు పంచాయతీ ఏరియాలో ఎస్టిమేటు ధాఖలా వర్కు చేయుటకు సీల్డు టెండర్లు తేది 4.8.82 బుధవారము సాయంత్రము గం. 3.00ల వరకు ఈ క్రింది సంతకముదారునిచేగాని లేక వారిచే అనుమతి పొందినవారిచేగాని గ్రామపంచాయతీ ఆఫీసులో స్వీకరింపబడును. మరల అదేరోజు సాయంత్రము గం. 3.30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో పదరు సీల్డు టెండర్లు తెరువబడును. నిర్ణీత డిపాజిట్టు వెళ్లించని టెండర్లు మరియు సకాలములో రాని టెండర్లు నిరాకరించబడును. ఏ కారణం చేతనైనా టెండర్లు వాయిదా వేయుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి అధికారము కలదు. అందబడిన టెండర్లలో దేనినైననూ లేక అన్నింటిని తిరస్కరించు హక్కు గ్రామపంచాయతీకి కలదు. ఇతర వివరములు ఆఫీసు పనివేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	డిపాజిట్
1.	1982—83 సం.నకు స్టేషనరీ ఆర్టికల్స్ సప్లయి చేయుట.	రూ. పై. 100—00
2.	1982—83 సం.నకు పబ్లిక్ హెల్త్ ఆర్టికల్స్ సప్లయి చేయుట.	200—00
3.	1982—83 సం.నకు లైటింగ్ ఆర్టికల్స్ సప్లయి చేయుట. (అథర్వైజ్డ్ డీలర్స్ మాత్రమే అర్హులు).	500—00
4.	1982—83 సం.నకు మినియల్ సిబ్బందికి పైజామా యూనిఫారం మరియు పాదరక్షలు సప్లయి చేయుట.	100—00
5.	పర్చూరు గ్రామపంచాయతీ ఏరియాలో వివిధ లక్కముల పనులు 11 చేయుట. మొత్తం ఎస్టిమేటు విలువ రు. 24,000 చెల్లించవలసిన డిపాజిట్టు : 5%	

(సం) షేక్ మస్తాన్,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామ పంచాయితి, పర్చూరు.

హృదయవైద్యునిహెచ్చరిక

కీళ్లలో నొప్పిగా వున్నదని పిల్లలు పిర్యాదుచేస్తే, దానికి జ్వరం కూడా తోడయితే గుండెకు సంబంధించిన రోగాలు వారికి రాకుండా చూడడానికి డాక్టర్ దగ్గరకు వెళ్లి పరీక్ష చేయించవలసిన సమయం వచ్చిందన్నమాట.

ఆ లక్షణాలు "రుమాటిక్ హార్ట్‌వాల్వ్ డిసీజ్" అనే ఘోరాన్ని సూచిస్తాయి.

చాలా మంది తల్లిదండ్రులు సాధారణంగా ఈ "హృదయిక" ను అలక్ష్యం చేస్తారని ప్రసిద్ధి హృద్రోగ నిపుణుడు, కలకత్తా వైద్య పరిశోధనా సంస్థ (సి. ఎం. ఆర్. బి.) గుండె జబ్బుల కేంద్రం నిర్వహణా కేంద్రం అధికారి డాక్టర్ ప్రతయేష్ చటర్జీ చెప్పారు. కీళ్లనొప్పులతోకూడిన జ్వరంవచ్చిన పిల్లలకు ఈ రోగం వచ్చే నీలుస్వందున వారిని వైద్యులచేత క్షుణ్ణంగా పరీక్షించదేయడం అవసరమని ఆయన అన్నారు.

"రుమాటిక్ హార్ట్‌వాల్వ్ డిసీజ్" గాని, ధమనుల కుగ్గుతలగాని ఉన్న రోగులకు సి. ఎం. ఆర్. బి. లో దాదాపు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయబడుతున్నాయని, ఈ శస్త్ర చికిత్సలకు 30 వేల రూపాయల వరకు ఖర్చవుతున్నా చేస్తున్నామని ఆయన సి. టి. ఐ. కి తెలియ జేశారు.

నెల రోజుల నుంచి 80 సంవత్సరాల వరకు వయస్సుగలవారు ఈ శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చునని ఆయన చెప్పారు.

అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం నివారణకు రష్యా కృషి

మాస్కో, జులై 22:

అణ్వస్త్రాలను రష్యా తనకు తానై మొదట సారిగా ప్రయోగించబోదని హామీ ఇవ్వడం నిజ్జతకు నిదర్శనమని, సమర్థత సామరస్యం సాధనకు ఉద్దేశించబడిన ముఖ్యమయిన చర్య అని, ప్రపంచానికి అణుయుద్ధ ప్రమాదాన్ని తగ్గించవిధమే దీని అభిప్రాయమని ప్రముఖ రష్యన్ సైనిక వ్యవహారాల నిపుణుడు కర్నల్. జనరల్. కోలాయ్ చెరోవ్ ఒక గోష్ఠిలో తెలియ చేశారు. మూడవ ప్రపంచయుద్ధానికి మానవాళిని అంతం గావించడానికి తోడ్పడే ఆయుధాలు ఇప్పటికే ప్రపంచంలో పేరుకు పోయాయని చెప్పారు.

క్రొత్త రకాల అణ్వాయుధాలు తయారుచేయడం. నిర్ణీత ప్రాంతాలలో సిద్ధంగా వుంచడం వల్ల పరిస్థితి ఇంకా అస్తవ్యస్తం కావచ్చని చివరకు పెక్కుదేశాలు అణ్వస్త్ర యుద్ధానికి గురి కావచ్చని ఆయన హెచ్చరించాడు.

సోవియట్ యూనియన్ శాంతి కాముక దేశంగనుక యుద్ధప్రమాదం తగ్గించుటకు క్రొత్త మార్గాలని అన్వేషించ గలదని, సామ్రాజ్య వాదులు కల్పించే అవరోధాలను నెట్టివేసి ముందుకు సాగగలదని సూచించారు. రష్యా తీసుకునే ఈ క్రొత్త చొరవ వివిధ రాజ్యాలలో విశ్వాసం కలిగిస్తుందని అన్నారు. అమెరికా, ఇతర నాటో రాజ్యాలు తమ్మ నీతిని తాడుమాడు చేయడానికి సాగిస్తున్న ప్రయత్నాలవలన విశ్వాసం అనే దానికి చోటులేకుండా పోయిందని అన్నారు.

రైళ్లలో దొంగతనాలు

సూధిరీ, జులై 22:

నడిచే రైళ్ళలో 1981-82 లో 362 దొంగతనాలు జరిగినట్లు రాజ్యసభలో శ్రీ యు. ఆర్. కృష్ణన్ కు రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మల్లికార్జున్ తెలియ చేశారు.

ఎయిడెడ్ స్కూలు టీచర్ల సంతతికి ఉద్యోగాలు

విజయవాడ, జూలై 22" మృతి చెందిన టీచర్ల సంతతికి ఉద్యోగాలు ఛిద్రే సరుపాయం ఎయిడెడ్ స్కూళ్లకు కూడావర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు వేసినట్లు శాసన మండలి సభ్యుడు శ్రీ ఎం. జి.మాణిక్యరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. గురుకులాలు, స్కూళ్లు, స్టోరేజ్ వంటి మినిస్టీరియల్ పోస్టులకు మాత్రమే గాని వర్తిస్తుంది అని ఆయన తెలిపారు. 1.1.80 నాటికి ఐదేళ్లు అంతకు మించి సర్వీసు ఉన్న శిక్షణ పొందని గ్రేడ్—2 పండితులకు శాశ్వత ప్రాతిపదికపై మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వుచేసిందని, అయితే, ప్రమోషన్ పొందేందుకు వారు పండిట్ ట్రేనింగ్ పొందితీరాలని ఆయన వెల్లడించారు.

శిక్షణ పొందని గ్రేడ్—2 పండితుల సర్వీసుల క్రమబద్ధీకరణకు ఈ ఉత్తర్వు మూలంగా మార్గం సుగమం అయిందని ఆయన వివరించారు.

రమేష్‌నాయుడికి సన్మానం

రాజమండ్రి, జూలై 22 : సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు శ్రీ రమేష్ నాయుడుకు గత ఆదివారం ఇక్కడ జిల్ మోహన్ ఆర్ట్స్ వారు ఒక ప్రత్యేకసమావేశంలోసన్మానించారు. ఆయనను సన్మానపత్రము, శాలువా, పూలదండతో నగరంలోని అనేక సంగీత సంస్థలు సన్మానించాయి. శ్రీ జిల్‌మోహన్ మిత్రా స్వాగతం పలికారు.

సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రయువ కళాపరిషత్ శ్రీ పి. శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా హాజరైన మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సి. వి. రమణదాసు, శ్రీ ఎస్. ఎ. పట్వాలి, శ్రీ సి. ఎస్. ఎస్. మూర్తి, శ్రీ రమేష్‌నాయుడుని ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ రమేష్‌నాయుడు ఆహ్లాదకరమైన సంగీతాన్ని అందిస్తూన్నందులకు పత్రులు అభినందించారు.తనకు జరిగినసన్మానానికి శ్రీ నాయుడు ఉచితరీతిన సమాధానమిచ్చారు. చివరిలో జిల్‌మోహన్ ఆర్ట్స్ వారు సంగీతం వినిపించారు. (స్వ. వి)

కోదాడలో లారీ డ్రైవర్ల సమ్మె

నల్గొండ, జూలై 22:

తమ జీతాలను పెంచవలసి కోదుతూ కోదాడలో ఈ నెల 19 నుండి లారీ డ్రైవర్లు, క్లీనర్లు నిరవధిక సమ్మె జరుపుతున్నారు.

గత రెండు సంవత్సరాలనుండి లారీ కార్మికులకు జీతాలు పెంచుతామని యజమానులు హామీలు ఇస్తున్నారేతప్ప అవి అమలుపరచలేదని, కావున తమ వ్యాయసమ్మతమైన కోర్కెలను సాధించేందుకే సమ్మె చేస్తున్నామని కోదాడ లారీ వర్కర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ అల్లాడి లింగయ్య తెలిపారు. ఈ సమ్మెవల్ల రవాణా వ్యాపారం స్తంభించిపోయింది. (హి. స.)

వి. వి. రామన్ & సన్

55, రాష్ట్రపతి రోడ్,
జె. బిల్ హౌస్ ఎదుట,
సికింద్రాబాద్-500003.

నోటీసు

ఆర్కే ప్రొడక్ట్సులకు అనగా జానపాన్, ఇడ్లీ, వడ పరిలకు దోసె మిక్చర్లకు విజయవాడ మరియు కృష్ణా జిల్లాకు మె. ఆలోకా ఎంటర్‌ప్రైజెస్‌వారు మా పంపిణీదారుగా వ్యవహరించరని ఇందు మూలంగా ప్రకటించడ మైనది. మా ద్వారానే పరస్పరాలు జరుగునని డీలర్లందరకు తెలియజేయుచున్నాము.

ఫర్ వి. వి. రామన్ & సన్
పార్టనర్.

NOTICE

IN THE COURT OF THE 7TH ADDL. JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD

O. P. No 323 of 1981

Between :

Smt. RamaDevi - Petitioner

and

N. P. Ranga Rao-Respondent

To Sri N. P. Renga Rao, S/o Sri K. Vijayaramaiah, Driver, Nutrine Confectionery Company Ltd., palamanur Road, Chittoor (A. P.) 577 002.

Please take notice that suit O. P. No. 323/1981 for divorce filed in the Court mentioned supra is posted to 25.8.1982 at 11 a m for your appearance Notices have been returned unserved. Hence you are informed to be present on the above date before the court personally or through your advocate. failing which ex parte proceedings will follow.

(Sd) Akula Satyanarayana Rao
Advocate

By order of the court
Hyderabad. 20.7.1982

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

బండ్లమొత్తు 522663. వయా వినుకొండ, గుంటూరు జిల్లా (ఎపి)

Grams : HINDZINC Bandlamottu. Phone : 22 & 39.

Tender Notice Ag/Pur/1/101/82/13.7.82.

వినుకొండకు 25 కి. మీ. గల బండ్లమొత్తు సీసపుగనుల నుండి (సుమారు 350 నుండి 400 మె.టన్నుల వరకు లెడ్ కాన్సెంట్రేట్స్ లాజు పద్ధతిలో రవాణా చేయుటకు అల్ ఇండియాబ్యాంక్స్ అసోసియేషన్ ఆమోదింపబడిన ప్రసిద్ధ రవాణా సంస్థల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. రవాణాకు సంబంధించిన షరతులు, నిబంధనలను ఈ ఆఫీసులో కోరినవారికి సరఫరా చేయబడును. కాంట్రాక్టు ఇచ్చిన తేదీనుండి ఒక సంవత్సరం అమలులోనుండును. ఇమ్ము 1% వరకున రేటు తెలియవచ్చును. ట్రాన్సిట్‌మెంటు అనుమతించబడదు. విజయము అభించిన టెండరరు క్యాష్ సెక్యూరిటీగా రు.15000లను బ్యాంక్ గ్యారంటీగా రు.75000లను డిపాజిటు చేయవలెను. ధరావతు రు. 8000లకు "హిందుస్థాన్ జింక్ లిమిటెడ్" పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బండ్లమొత్తు బ్రాంచిపై డ్రా చేయబడిన డిమాండ్ డ్రాఫ్టును జతపర్చిన, టెండర్లను సీల్డు కవర్లలో ఉంచి, పైన "లెడ్ కాన్సెంట్రేట్స్ రవాణా కొరకు టెండరు అని వ్రాసి సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ వారికి 14.8.1982 సా. 3 గంటలలోగా అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు సా. 3.30గంటలకు తెరువబడును. ఏకారణము చూపకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు కంపెనీ హక్కు రిజర్వు చేసుకొనియున్నది.

AG/PR/4/82.83 సూపరింటెండెంటు ఆఫ్ మైన్స్

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు

దిగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము- ఎక్కువగా గల హెవీ మిషనరీ యొక్క విడిభాగముల అమ్మకం

ప్రొసీడింగ్స్ నెం. CCD/24/F. 2425/82-1 తే. 29.6.82

దిగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీముకు సంబంధించి ఈ క్రింద తెలియ పర్చిన హెవీ ఎర్త్ మూవింగ్ మెషినరీకి సంబంధించిన ప్రక్కనగల విడి భాగములను "ఉన్నవి వున్నట్లే సున్న విధంగానే" అను షరతుపై అమ్మకపరచుటకు లభిస్తున్నవి.

వరుస నెం.	స్పెసిఫికేషన్ నెంబరు	వివరణ	అమ్మకం సమ్మతితో జేర్చి టెండరు షెడ్యూల్ ధరలు
1.	C. 689/LS 166/82	టిడి 25 డంపర్స్ కొరకు విడిభాగాలు.	రు. 50
2.	C. 690/LS 167/82	డి ఇ టి 250 డంపర్స్ కొరకు విడి భాగాలు.	50
3.	C. 691/LS 168/82	టి-100 సిం. డంపర్స్ కొరకు విడి భాగాలు.	50
4.	C. 692/LS 169/82	హెచ్. డి. 16 డంపర్స్ కొరకు విడి భాగాలు.	50
5.	C. 693/LS 170/82	పాడర్ డంపర్స్ కొరకు విడి భాగాలు.	50
6.	C. 694/LS 171/82	మోటార్స్ డంపర్స్ కొరకు విడి భాగాలు.	50
7.	C. 695/LS 172/82	యూక్లిడ్ (Euclid) డంపర్స్ కొరకు స్పేరర్లు.	50
8.	C. 696/LS 173/82	38 టి ఎక్స్ కవేటర్ కొరకు విడి భాగాలు.	50
9.	C. 697/LS 174/82	33 టన్నుల ఎక్స్ కవేటర్ కొరకు విడి భాగాలు.	50
10.	C. 698/LS 175/82	38 టన్నుల ఎక్స్ కవేటర్ కొరకు విడి భాగాలు.	50
11.	C. 699/LS 176/82	వి. జి. రోడ్ రోలర్ విడి భాగాలు.	50
12.	C. 700/LS 177/82	బి. ఎం. రోడ్ రోలర్ విడి భాగాలు.	50
13.	C. 701/LS 178/82	టర్. డి. రోడ్ రోలర్ విడి భాగాలు.	50
14.	C. 702/LS 179/82	లైమ్‌స్టోన్ విడి భాగాలు.	50

2. పైన తెలియపర్చిన విడిభాగాలు సెంట్రల్ స్టోర్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/ఎం. ఎస్. టి. డివిజన్, ఎస్. ఎస్. పౌచ్. ఇ. స్కీము, దోంకరాయి-531110, విశాఖపట్నం జిల్లా, ఆం. ప్ర. నందు గలవు. సదరు సామగ్రి తేది 27.7.1982 నుండి 16.8.1982 వరకు, ఆదివారమును మరియు ప్రభుత్వ సెలవు దినాలు మినహాయించి, ఉ. 10 గం. నుండి సా. 12.30 వరకు పనిదినాలలోనూ.

3. పైన తెలియపర్చిన విడిభాగములు కొనుగోలునందు ఆసక్తిగల టెండరుదారులు సీలువేసిన టెండర్లు డిప్యూటీ సెక్రటరీ (బోర్డ్ మీటింగ్స్), ఎ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్‌సౌధ, రూం. నెం. 124, హైదరాబాద్—500049 వారికి తేది 18.8.1982 నాడు సా. 12 గంటలకు చేరునట్లు పంపబడునవి. టెండర్లు డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/సివిల్ వారిచే లేదా వారి అధికారం పొందిన ప్రతినిధిచే హాజరు కాగోరు టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షములో రూం. నెం. 110, 1వ అంతస్తు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—49 నందు ఈ క్రింది టైమ్ టేబుల్ ప్రకారము తెరువబడును.

స్పెసిఫికేషన్స్ 1 నుండి 4 తేది 18.8.82 సా. 3 గం. లకు,
స్పెసిఫికేషన్స్ 5 నుండి 14 తేది 19.8.82 ఉ. 11 గం. లకు

4. టెండరు పెట్టునందు ఆసక్తిగల టెండరుదారులు ప్రతి టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు (క్రింద అమ్మకం పన్నుతో సహా) రు. 50 లకు డి ఆఫీసర్, ఎ. పి. ఇ. బోర్డు వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఏదేని షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి పొందిన డిమాండు డ్రాఫ్టును చీఫ్ ఇంజినీర్/సివిల్, ఎ. పి. ఎస్ ఇ బోర్డు, విద్యుత్‌సౌధ, రూం. నెం. 116 హైదరాబాద్ వారికి కార్యాలయ టెండరు స్పెసిఫికేషన్ కొరకు పంపి, తేది 26.7.1982 నుండి 13-8-1982 వరకు పొందవచ్చును. టెండరు స్పెసిఫికేషన్ పోస్టుద్వారా పంపగోరినచో రు. 10 అదనపరుగా లగును పోస్టల్ ఆలస్యమునకుగాను, మార్గాంతరమునందలి ధాక్యపోంట్లు పోయినను లేదా క్రింది సంతకందారులు సెట్టి బాధ్యత వహించరు. టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద ఒక పోరి చెల్లించిన దాత్తనము ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి చెల్లింపబడదు.

5. టెండరు స్పెసిఫికేషన్ నందు నిర్దేశించిన విధంగా ధరావత్తును టెండరుతోపాటు దాఖలు పర్చవలెను. గడువు తేది మరియు సమయము తర్వాత చేరిన టెండర్లు నిర్లక్ష్యించిన ధరావత్తు వంటివి టెండర్లు పరిగణింపబడవు. ఈ బోర్డుయొక్క విధివిధానాలకు నిర్వహించుటకు బోర్డువారు కార్యాలయంగా ధరావత్తును కలిగియున్న టెండరుదారులకు ఈ విధానంలో ధరావత్తు సామ్యము చెల్లింపునుండి మినహాయింపు ఇవ్వలేదు. వారు కూడా స్పెసిఫికేషన్‌నందు నిర్దేశించిన ధరావత్తు సామ్యమును దాఖలు పర్చవలయును.

6. అసక్తిగల టెండరు దారులు విడిభాగాలయొక్క ప్రతి గ్రూపుకు విడిగా టెండరుస్పెస్యాల్స్‌ను కొనుగోలు చేయవలెను. సదరు టెండర్లను సీలువేసిన కవర్లయందు విడిగా దాఖలు పర్చవలెను.

7. ఏ ఒక్క విడిభాగమునైననూ లేదా ఏదేని (గ్రూపులోనికి వచ్చు) అన్ని విడిభాగములు ఆంశికమునకు అమ్ముటకు ఎ. పి. ఎస్. ఇ. బోర్డుకు హక్కుగలదు ఏ కారణమును తెలియజేయకనే ఏదేని లేదా అన్ని అభ్యర్థనలు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బోర్డుకు అధికారము గలదు.

(సం) కె. సుంకిరెడ్డి,
చీఫ్ ఇంజినీర్/సివిల్

అంతి:— HYDRAULICS.
టెలిఫోన్లు:— 30506 ఎక్స్‌టెన్షన్ 201 లేదా 222841.
హైదరాబాద్—500049.
DIPR No. 431/C3/Ad 1982

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయం, పంచాయతీరాజ్, హైదరాబాద్.

చిట్ టెండరు నోటీసు నెం. 3/HD2/82-83 తేది 26-6-1982

చిట్ టెండరు నోటీసు

1. ఈ క్రింద గల పనులు చేయుటకు హైదరాబాదు సర్కిల్‌పరిధిలోగల పంచాయతీరాజ్‌కు చెందిన వారియొక్క ఇంటర్ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు నుండి, II వ & అంతకు తరగతి కాంట్రాక్టర్లు నుండి విర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పంచాయతీరాజ్, హైదరాబాదు వారికి లేదా సర్కిల్ పరిధిలోగల వారి కార్యాలయం నందు తేది 29-7-1982 నాడు వ. 4 గం. వరకు అందుకోబడి, సదరు టెండర్లు అదేరోజున సా. 4-15 క్ర గంటలకు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, పంచాయతీరాజ్, హైదరాబాదు వారిచేగాని లేదా వారి డిప్యూటీవారిచేగాని తెరువబడును.

2. టెండరు షెడ్యూల్లు ఫారంకొరకు పంపే దరఖాస్తులతో ఈ దిగువ (10) వ కాలమునందు చూపిన ఎగ్జిక్యూటివు ఇంజనీర్, పంచాయతీరాజ్, నిజామాబాద్ వారికే తేది 26-7-1982 నాడు లేదా అంతకుముందుగా అందుకోబడును. దర ఖాస్తులలో ప్రతి టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద ఈ క్రింద చూపిన నిజామాబాద్ జిల్లాకు చెందిన 003 ఇంజనీరింగ్ ఫండ్స్ జనరల్ స్కీంలకు అమ్మకం పన్నుక్రింద ఇందులకు సంబంధించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు చెల్లించి టెండర్లు పొందిన విడివిడి చలానాలను జతపర్చి పంపవలెను. టెండరు డాక్యుమెంటు, ఈ దిగువ (10) వ కాలమునందు చూపిన ఎగ్జిక్యూటివు ఇంజనీర్, పంచాయతీరాజ్ కార్యాలయం నందు తేది 27-7-1982 నుండి అమ్మబడును.

3. టెండర్లు ఆందుకొనుటకు నిర్ణయించిన తేదీ ఒక అసాధారణ సెలవు దినమైనచో, టెండర్లు స్వీకరించు అధికారి ఎవరో ఆయన సెలవు దినమునాడు పనిచేయునట్లయితే ఆ రోజు టెండర్లు స్వీకరించి తెరువబడును.

4. టెండర్లు సీలువేసిన కవరుమీదనుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, పంచాయతీరాజ్, హైదరాబాద్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌వారి చిరునామాకు అందునట్లు పంపవలెను. కవరుమీద టెండరు దారుపేరు, వారిపూర్తి చిరునామా, పనిపేరును వ్రాయవలెను.

5. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, హైదరాబాద్ వారు కల్గియున్నారు.

6. టెండరు రేట్లు అన్నీ అక్షరాలలోనూ, అంకెలలోనూ కోట్ చేయవలెను.

7. ప్రతి టెండరుతో తగిన ఇన్‌కంటాక్సు అధికారిచే నిర్ణీతఫారములో జారీచేయబడిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపర్చి పంపవలెను. ఈ సర్టిఫికేటు ఇచ్చి జారీ చేయబడిన తేదీనుండి ఒక యేడాది కాలపరిమితిగా ఈ కాలంలో దాఖలుపర్చిన అన్ని టెండర్లకు చెల్లుబాటులో వుండవలెను.

8. ప్రతి టెండరులోపాటుగా ధరావత్తు సొమ్ము క్రింద లేదా క్రింద పనికి వీలుగా చూపిన సొమ్మును లేదా సంబంధించిన జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ 003 ఇంజినీరింగ్ పద్దుకు లేదా సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్‌వారి పేర్న స్టేట్‌బ్యాంక్ యొక్క ఏదేని బ్రాంచీలందు లేదా క్రింది హెడ్ ఆఫ్ అకౌంటులకు ఎవరికి సంబంధించిన జిల్లాలోని ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకులో చెల్లింపబడుటకు గాను చలానా లేదా బ్యాంకు డ్రాఫ్టునుగాని జతపర్చి పంపవలెను. ఎట్టి పరిస్థితులలోనూ చెక్కులు, లేదా నగదు అంగీకరింపబడవు.

9. విజయం పొందిన టెండరుదారుని యొక్క ధరావత్తు సొమ్మును, టెండరుదారుని సమ్మతం (అనగా తిరస్కరింపబడినట్లుగా) అందిన తరువాతనే అందిన విడిసి జిల్లాపరిషత్ ఇంజనీరింగ్ ఫండ్స్‌కు పరిపెట్టబడినందుకు తిరిగి చెల్లింపబడును.

ఆంగీకరింపబడిన షెడ్యూలు ధరలకు ఒప్పందం కుదుర్చుకొన భాగంగాగల అడ్డుగా స్పెసిఫికేషన్లు వారి డాక్యుమెంట్లను పి. పి. డి. ఎస్. అనగా స్పష్టంగా ఫర్నిలీయిన లేదు. టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. వాటిని యిందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

Zilla Parishad Head of Account :— Deposits and advances (b) Deposits not bearing interest 847 Deposits of local fund 0.45 Panchayat Body fund 03 Act. Zilla Parishad funds 001 003 Engineering Funds.

Sales Tax — Head of Account 040 Sales tax 10 Receipt under State Sales tax Act. 01 Tax collection.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	అమ్మకపు పన్ను	టెండరు షెడ్యూలు లోపాటు 1½% భద్రత్తు సొమ్ము	ఒప్పంద పత్రంకు మీదనుగా 1% ధరావత్తు సొమ్ము	పని పూర్తి గడువు	కాంట్రాక్టు స్వభావం	టెండరు షెడ్యూళ్ల పరిశీలనకై దరఖాస్తులు అందకోనుకాంట్రాక్టర్ల తరగతి	టెండరు షెడ్యూళ్లు లభ్యమయ్యే డివిజన్
1	2	3	4	5	6	7	8	9	10
1)	హాస్పిజిపేట నుండి గడ్కోల్ పంచాయతి సమితి — భీమగల్ (నిజామాబాద్ జిల్లా) రోడ్ మీద గడపోల్ గ్రామం సమీపంలోని కప్పలవాగుకు అడ్డంగా లో లెవల్ కాజ్‌వే (Low level Cause way) నిర్మాణం,	రూ. 100/-	రు. 4.25	రు. 8,250	రు. 5,500	9 నెలలు	LS	II తరగతి & అపైన.	ఎగ్జిక్యూటివు ఇంజనీర్, పంచాయతీరాజ్, నిజామాబాద్.

(సం) మహమ్మద్ ఇనాముల్ హాక్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. ఆర్., హైదరాబాద్.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

వస్తీడు వుష్పాలు — కీర్తిసుహాస్
పెళ్ళికు పిల్లలు — సంగం, త్రిదేవి
ప్రతిశాధం — జనంత్, మీనా, సారథి, రాధిక, కోణార్క్.
సత్యం, సాగర్.
ఇది పెళ్ళంటారా — దివన్. సాయి. రాజేశ్వర్.
సర్కస్ ప్రపంచం — త్రినేత్ర 35.
పట్టాలకి తిప్పలేదు — చిత్రాజీ 70,
టిక్ టిక్ టిక్ — సోఫర్
బొట్టిలివుతి — సుదర్శన్ 35, అలంకార్,
గోపాలకృష్ణుడు — సంధ్య 70, అంజలి టాకీస్,
నిప్పురుగప్పిన నిప్పు - సుదర్శన్ 70.
జస్టిస్ చౌదరి — తారకరామా.
నాలుగు స్తంభాలాట — దేవి 70.
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య — శాంతి,
ఖుదీలేక — సంధ్య35,
తిష్టన శకుంతం — అప్సర
అంతకాదిదిఅరంభం-శ్రీలక్ష్మీటాకీస్
మానవుడు మహనీయుడు — జగతి

హిందీ:

మై ఇంతేకామ్ లూంగా — రామకృష్ణ 70, ప్రభాత్ 70. సుధా దీలర్స్, శ్యామ్, గోకుల్, ప్రశాంత్.
అత్తలాత్ - రామకృష్ణ35 అనంత్, అల్కా, మీరా దీలర్స్, శోభన, శ్రీరమణ సుఖన్, రామ్.
అదర్ సే మత్ బూర్ - చిత్

కుకట్‌పల్లిలో ఫ్లాటులే తప్ప వేర్వేరు ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వలేదు: శేషశయనరెడ్డి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, జూలై 22:

హైదరాబాదు నగర సమీపంలోని కుకట్‌పల్లిలో రాష్ట్ర గృహ నిర్మాణ మండలి దరఖాస్తు దారులకు ఇళ్ళను నిర్మించి ఇస్తామనే వ్యవహారం ప్రకటనలో తెలిపింది తప్ప వేర్వేరు ఇళ్ళను నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వలేదని గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ జి. శేషశయన రెడ్డి పేర్కొన్నారు.

శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఎం. ఓంకార్, శ్రీమతి ఎం. స్వరాజ్యం, శ్రీమతి జి. ధనలక్ష్మి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సోమవారం శాసన సభలో మంత్రి జవాబిస్తూ, ఫ్లాట్లకు, వేర్వేరు ఇంటికి ధరలో వ్యత్యాసం ఉన్నదనీ, వేర్వేరు ఇళ్ళు ఇవ్వడం కష్టమనీ ఫ్లాట్లు ఇవ్వాలనే విధ్యయానికి రావడం జరిగిందనీ, దీనివి పెద్ద సమస్యగా లేవదీయడం అవసరం కాదని అన్నారు.

కుకట్‌పల్లిలో 1300 ఎకరాలు సేకరించి 42 వేల ఇళ్లను నిర్మించాలనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని 1979లో జరిపిన డిమాండు సర్వేలో 8781 దరఖాస్తులు, 1980-81 లో జరిపిన డిమాండ్ సర్వేలో 36 వేల దరఖాస్తులు వచ్చాయని మంత్రి చెప్పారు.

మొదటి డిమాండ్ సర్వేలో దరఖాస్తు చేసిన వారికి ఇళ్ళను కేటాయించిన తర్వాతే రెండవ దశలో దరఖాస్తు దారులకు ఇళ్ళను ఇస్తామని మంత్రి తెలిపారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి వంద ఎకరాలు కావలగకు, గృహ నిర్మాణ మండలి ఉద్యోగుల సంఘానికి 38 ఎకరాల పైచిలుకు భూమిని ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ ఓంకార్ మాట్లాడుతూ 79 లో జరిపిన సర్వేలోని దరఖాస్తు దారులకే ఇళ్లు ఇవ్వకుండా 80, 81 సంవత్సరాలలో ఎందుకు దరఖాస్తులు కోరవలసి వచ్చిందని ప్రశ్నించారు. గృహ నిర్మాణ మండలి ఇళ్ళు ఇస్తానని వాగ్దానం చేసిందనీ, అంతస్తులపై అంతస్తులు కట్టి ఇస్తామని లేదు కదా అని ఆయన అడిగారు.

ధర్మారెడ్డి కాలనీకి కొన్ని వందల ఎకరాల భూమిని కారు చౌకగా అమ్మివేయడం జరిగిందనీ, గృహ నిర్మాణ మండలి ఎక్కడా కొత్త అనేలు సభ్యులకు ఇళ్లు రాకుండానే అప్రమత్తం పాల్పడిందనీ శ్రీ ఓంకార్ విమర్శించారు. న్యాయస్థానం నలిగిలోకి రావి ఇళ్లను ఎమ్మెల్యే సభ్యులకు కేటాయించాలని ఆయన కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం జియాలజీ శాఖలో దొంగతనం

విశాఖపట్నం, జూలై 22

ఆంధ్ర విశ్వ విద్యాలయం భూగర్భ శాస్త్ర (జియాలజీ) విభాగానికి చెందిన రు. 3 లక్షల నుండి రు. 4 లక్షల వరకు విలువ చేసే పరికరాలు ఇటీవల దొంగిలించబడినట్టు విశ్వ విద్యాలయ ప్రతినిధి బుధవారం తెల్పారు.

విశ్వ విద్యాలయ అధికారులు ఈ విషయాన్ని పోలీసులకు విన్నవించారు. విచారణ జరుగుతున్నది.

ధర్మంమార్చిడి

ప్రైవేటు డాక్టరులు వైద్యవృత్తిలో తప్పు చేసి ఒక అద్భుత విజయాన్ని సాధించారు. ఇళ్ళంతా కాలిపోయిన ఒక మెకు తిలపించి ఇళ్ళతాకా చనిపోయిన వ్యక్తి పర్యం తిసి అతికారు.

మింగి యే యింగి అనే 38 ఏళ్ళ శ్రీ షాంగ్‌హాయ్ కేబరేట్‌లో పనిచేస్తుంది. ఒకసారి ఆ కేబరేట్‌లో పెద్ద ప్రేలుడు సంభవించింది. అపుడు వయస్సు 54 కాలకన్నా ఎక్కువ కాలిపోయింది. అనేలామె చని పోవడం జరగమే అవకాశాన్నపు అందరూ, అయితే ఈ ప్రమాదం జరిగిన రెండేళ్ళలో అమె మళ్ళీ సంపూర్ణ ఆరోగ్యంతో డ్యూటీలో చేరింది. అంతే కాదు. పోయినకాలిన గుర్తులు కూడా తెలియడం లేదు.

షాంగ్‌హాయ్ వైద్యశాలలో కాస్మెటిక్ సర్జరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ చిచెం యాంగ్ అద్భుతమైన ఈ ఆపరేషన్‌ను చేశారు. ఒక వ్యక్తి చనిపోగా తనచర్మాన్ని దానంగా ఇస్తే ఆ చర్మాన్నితిసి మింగి కిలగాకి అతికారు. అతికినపుడు ఆ చర్మం చనిపోయిన దానిలో దాగిలుడుగున అమె స్వతచర్మం వచ్చింది.

బ్రిటను సర్జన్ థిగ్గిస్ జాన్సన్ అనే ఆయన ఈ చర్మం మార్పిడి ఆపరేషన్ గురించి ఎంతో శ్రమించేశారు. అయితే సత్ఫలితాలు కనిపించకపోగా ఆయన 1978లో తన ప్రయత్నాలు విరమించుకున్నారు. డా॥ జాన్సన్ తన పెట్టిన పద్ధతులు మీదే పరిశోధన కొనసాగించి ఈ శస్త్రచికిత్సా విధానాన్ని కనుగొనగలిగామని ప్రొఫెసర్ యాంగ్ చెప్పారు.

ఇంటర్‌కు చిత్రవిద్య ఒక విద్య!

విజయవాడ, జూలై 22: ఇంటర్మీడియట్ పాసయ్యి వరకూ బాలురకు కూడా ఉచిత విద్యాంగ్రులు అందిస్తున్నారని సౌకర్యం ఈ విద్యాసంవత్సరం మంత్రివర్గానికి చెందిన ఒక విద్యార్థి విజ్ఞప్తిపై కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి, విద్యామంత్రి 300 తెల్పితే గానీ సీటు ఇవ్వలేదని చేసిన ప్రకటనలు ప్రకటనలవరకే పరిమితమైనట్లున్నది.

నగరంలో అనేక ప్రయివేటు ఇంటర్మీడియట్‌కు ట్యూషన్ ఫీజులు తెలుస్తున్నది. నగరంలో అనేక ప్రయివేటు కళాశాలలో యథావిధిగా ఫీజులను నాలు చేయరాదని ప్రభుత్వం ఉత్తర్వులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. జారీ చేసినప్పటికీ అనేక ప్రయివేటు కళాశాలల్లో వసూలు చేస్తున్నారు. గవర్నరు ఉత్తర్వులు ఒక కళాశాలలో రెండుసంవత్సరాల ఫీజు 500 ముందుగా తెల్పితేగానీ సీటు ఇవ్వడం లేదని విద్యార్థులు అంటున్నారు. కొన్ని కళాశాలల్లో ఈ ఫీజుకు రసీదులు ఇవ్వడం లేదని విద్యార్థులు అంటున్నారు. ప్రవేశం కొరకు విపరీతమైన రద్దీ కనిపిస్తున్నది.

స్థానిక ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు మాత్రమే వుండగా సుమారు దరఖాస్తులు వచ్చినట్లుగా శ్రీ సోమేశ్వరరావు తెలిపారు. ఉన్న తగిన వసతి సౌకర్యాలు లేనందున అ సెక్షన్లు గురించి ఆలోచించేస్థితిలో అయిన అన్నారు. నగరంలో మైన ఈ కళాశాలలో పెరుగుతున్న వసరాల దృష్ట్యా భవనాలు, ఇతర సౌకర్యాలు కల్పించడంలో ఆలు ప్రభుత్వంగానీ, ప్రముఖులు గానీ ఏమీ శ్రద్ధ చేయలేదు.

నగరంలో మరో ప్రముఖ కళాశాలనికే కె. బి. యన్. కళాశాలలో 400 2 వేల దరఖాస్తులు అందినట్లు తెలిపారు. శారదా కళాశాలలో 480 మంది 1600 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది.

ప్రతి కళాశాలలో ఉన్నసీట్లు కన్నా నుండి పదిరెట్లు దరఖాస్తులు వస్తున్నాయి. ఏకళాశాలలోనూ అదనపుసెక్షన్లను ఇంత భించలేదు. గొల్లపూడి వద్ద ఒక జూ కళాశాల, సిద్ధార్థ వారు మహిళా జూ కళాశాలను మాత్రమే నూతనంగా ఏర్పాటు చేసారు.

ఉన్నసీట్లు పరిమితమయినందున, విద్యార్థులు సీట్లు దొరకక బాధపడుతున్నారు. ప్రయివేటు కళాశాలలు ఈ అవకాశాన్ని అదనుగా తీసికొని వేలాది రూపాయిల విరాళాలు వసూలుచేస్తున్నట్లు తెలుస్తున్నది. యం. పి. సి. గ్రూపులో సీటురావాలంటే వేలరూపాయిల వరకూ చెల్లింప వలసి వస్తున్నది.

గాంధీనగరంలోని ఒక కళాశాలలో పాలక కమిటీ సభ్యులు ఒకచోట కూర్చొని, విద్యార్థి తల్లితండ్రులతో విరాళంపై బేరం అడిగారు. కోసం నారద మహర్షి ధ్యాన చేసిన ప్రదేశమట! శివుని కృపచే నారదమహర్షి గాన విద్యాకోవిదుడయ్యాడు. రెండు నదుల సంగమం మాదిరిగా రెండు మార్గాల కూడలి దగ్గర రుద్రప్రయాగ ఉంది. ఒక దారి బదరీనాథ్‌కు, మరో దారి కేదారీనాథ్‌కూ వెళ్తాయి.

రుద్రప్రయాగ చేరిన వెంటనే నేను బాగా ఎర్రని ప్రదేశానికి వెళ్లి బాగా దిగువగా ఉన్న నది పైపునకు కెమేరా ఉంచాను. రుద్రప్రయాగ నివాసులు, తెర్లికులు గుమిగూడి ఆ మార్గాన్ని ఆక్రమించారు. ఎక్కడ చూసినా జనమే! దాదాపు దూరప్రదేశాల నుండి కూడ కొంత మంది వచ్చారు.

ఇంకా వుంది

రెండేళ్ళ బాలుని హత్యచేసిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

గోండా, జూలై 22:

రెండేళ్ల పిల్లవాడిని అతని రక్తాన్ని త్రాగిన మెహబూబ్‌కు న్యాయమూర్తి శ్రీ ఎల్. ఎన్. లాల్ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

ఇది 1980 నాటి సంగతి. దేశంలో మూఢనమ్మకాలకు మన సోదరులు ఇస్తున్న విలువ ఎంత గొప్పగావుందో ఈసంఘటనని బట్టిమీకే అర్థమవుతుంది.

ఇక్కడికి 20 కి. మీ. దూరంలో ఆటోకి అనే వూరుంది. ఆ వూళ్లో మెహబూబ్ అనే వాడున్నాడు. ఈ మెహబూబ్ చాలాకాలంనుండి జబ్బుతో బాధపడుతూంటే పాపం మాదిలేక ఢిల్లీకి చెందిన ఒక మౌలానా వో వెంట వలహా నిచ్చారు. ఆ పెదవ వలహాను అతడూ మక్కువగానే పాటించాడు.

ఇంతకూ ఆ వలహా ఏమంటే పిల్లవాణ ఎంపి అతడి రక్తాన్ని త్రాగితే జబ్బునయమవుతుందని ఆ వృద్ధుడ ఆ వలహా మేరకు తన ఇంటిదగ్గర ఆడుకుంటున్న మహగూ అనే రెండు సంవత్సరాల పిల్లవాణ్ణి తన ఇంట్లోకి లాక్కొనిపోయి, చంపి అతని రక్తాన్ని త్రాగాడట ఆ పరమాన రాక్షసుడు.

పోలీసులు పిల్లవాడి శవాన్ని స్వాధీనం చేసికొని మెహబూబ్‌ను అతని తల్లిదండ్రులనూ అరెస్టు చేశారు. ఇప్పుడతనికి యావజ్జీవ శిక్ష విధించబడింది. (హి. వ.)

'శుభలేఖ' చిత్రాన్ని యిటీవల న్యూఢిల్లీ రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తిలకించారు. సమాజ స్పృహతో ప్రయోజనాత్మకమైన చిత్రాన్ని నిర్మించినందుకు నిర్మాత శ్రీ వి. వి. శాస్త్రిని రాష్ట్రపతి అభినందించారు.

సెట్వీన్ కార్మికుల ధర్నా: 25మందిఅరెస్ట్

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, జూలై 22:

నగరంలోని చిరాగ్ అలీ లేక్‌లో సెట్వీన్ కార్యాలయంవద్ద ధర్నా జరిపి, మేనేజర్‌ను కొడతానని బెదిరించినందుకు 25 మంది సెట్వీన్ కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

గత రెండు నెలలుగా వేతనాలు ఇవ్వనందుకు 25 మంది కార్మికులు బుధవారం సెట్వీన్ కార్యాలయంవద్ద ధర్నా జరిపి, మేనేజర్‌ను ఘెరావ్ చేశారు. మేనేజర్‌ను కొడతానని బెదిరించడంతో ఆక్టోపస్ పోలీసులు ఈ కార్మికులను అరెస్టు చేసినట్లు పోలీసు అధికారి చెప్పారు.

WANTED

Wanted smart, young and energitic men & women to work as canvassors and to book subscriptions to Andhra Patrika Daily, Andhra Sachitra Vara

బహుమతుల మొత్తం విలువ రూ. 20,000/-

వివరాలకు జ్యోతి తెలుగు మాసపత్రికను చూడండి.

భాగ్యలక్ష్మి మమ్ములను భాగ్యవంతులు చేయనుండి

భాగ్యలక్ష్మి

Bhagyalakshmi

ANDHRA PRADESH STATE LOTTERY

3 మొదటి బహుమతులు

యా 1 లక్ష

మొత్తం బహుమతులు విలువ రూ. 6,00,000

మొత్తం బహుమతుల సంఖ్య: 33,504

ఒక్కొక్కటి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా బహుమతులు గ్యారంటీ చేయబడినవి.

ఈ రోజే మీ టికెట్ కొనండి!

టికెట్టు వెల రూ. 1/-

పబ్లిసిటీ బోర్డుల ద్వారా

ప్రతినెల 8 మరియు 28 తేదీలలో డ్రా.

ANDHRA PRADESH STATE LOTTERIES

ఈ రోజు రాత్రి 9-30 గంటలకు హైదరాబాదు / విజయవాడ వివిధ భారతిలో భాగ్యలక్ష్మి చిత్ర సంగీతం "గాన మహాయజ్ఞం" వినండి.

ఈ రోజు శుభారంభం!

నేడే బ్రహ్మాండమైన విడుదల

ప్రతీకార జ్వాల — "రక్తానికి రక్తం" నవ్వినేపాలలో కూడిన చిత్రం.

'మై ఇంతెఖాం లూంగా'



తారాగణం: ధర్మేంద్ర, రీనారాయ్, డా. శ్రీరాం లాగూ, అమ్రిష్, అమ్రిష్‌పురి, అగా, నిరూపారాయ్ & ధారాసింగ్.

రామకృష్ణ 70ఎంఎం (ఎ.సి) — ప్రశాంత్

ప్రభాత్ 70ఎంఎం - సుధా డీలక్స్ - శ్యామ్ - గోకుల్

నేడు, రేపు & ఆదివారం 4 ఆటలు: 12-00 3-00 6-00 9-00

ముందుగా మీ సీట్లను రిజర్వు చేసుకోండి.

— టి. పుండరీకేశ్వర రావు & కా. రతీష్.

సంతోష్ 70ఎంఎం

రోజూ 3 ఆటలు: 3.30 6.30 9.30

హౌస్‌ఫుల్ ఆటలతో ప్రదర్శింపబడుతున్నది

ఇదివరలో మీరు చూసిన చిత్రాలకంటే ఇది మహోన్నత చిత్రంగా సినీ ప్రేక్షకులు అభివర్ణిస్తున్నారు. ఆక్షన్, మిస్టరీ, ఆధునిక ప్రేమ— ఈజీస్ ... వంటి భావాలతో ముగ్ధులనుచేసే చిత్రం

'స్పింక్స్'

వివరించలేని రద్దీ. నిరాశ పొందకుండా ముందుగా రిజర్వు చేసుకోవడం అవసరం.

అడ్వాన్స్ బుకింగ్: ఉ. 11 గం. నుండి మ. 1 గంట వరకు మాత్రమే.

ఈ రోజు శుభారంభం!

నేడే బ్రహ్మాండమైన విడుదల!

ప్రేమ & విలాసాలతో కూడిన గొప్ప చిత్రం

వినోద్ ఖన్నా సోహన్ కృతాలు వహించారు.

దౌలత్

తా.: వినోద్ ఖన్నా, జీనత్ అమన్, రాజ్ బబ్బర్, నరేష్, దేవన్ వర్మ, డా. శ్రీరాం లాగూ & అంజాద్ ఖాన్.

నేడు, రేపు & ఆదివారం 4 ఆటలు

రామకృష్ణ 35mm (ఎ.సి) - ఆనంద్ - అల్కా - రామ్

11-30 2-45 6-00 9-15

మీరా డీలక్స్ - సుభాష్ శ్రీరమణ - శోభన

11.30 2.30 5.45 8.45 12.15 3.30 6.30 9.30

మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి. — పబ్లిసిటీ: రతీష్

నేడే బ్రహ్మాండమైన విడుదల!

రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00



శీష్‌మహల్ సుదర్శన్ 35ఎంఎం రాజేశ్వర్

అబిడ్స్ ఎ/సి - హైదరాబాద్ సికింద్రాబాద్

(రోజు ఉ. 11-30గం. ఆటలు) (రోజు ఉ. 10-45గం. ఆటలు)

— పబ్లిసిటీ: శ్రీ శాంతికృష్ణ.



ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

పోలవరం ప్రాజెక్టు 'అంతేసంగతులా?'

...ర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో మెట్టప్రాంతం రైతులకు లబ్ధకిరణ...న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రోజు...కీ వెనుకబడటంతో రైతులు ఆందో...వ్యక్తంచేస్తున్నారు. 30సంవత్సరాలనుంచి ప్రాజెక్టు నిర్మాణానికి చేపట్టిన గ్రహ...వదలక పోవడం దురదృష్టం. చాలా ...త్సరాల క్రితం రామపాదసాగర్ ...జెక్టు పేరుతో ఈ ప్రాజెక్టు నిర్మా...కి ప్రయత్నాలుజరిగాయి. ఈ ప్రాజెక్టు ...గోదావరి నది నీళ్లు, భద్రాచలంలోని ...దాలు తాకుతాయని దీనిని రామ... ప్రాజెక్టు అని పిలిచేవారు.

ఈ ప్రాజెక్టు పంటకాల్వల కోసం తూర్పు గోదావరిజిల్లా ...జాలనగరం, రంగంపేట, సమితు...కూడా జరిగింది. అయితే మన చిన ఐదేళ్లలో నిర్మాణం ...లక్ష్యం వల్ల ఈ ప్రాజెక్టు ...సం దాల్చలేదు.

...యు గోదావరి జిల్లాల మెట్ట రైతులు మాత్రం అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు కోసం ఆందోళన చేస్తూనే ఉన్నారు. అయినా వారి మొరాలకించేనాథుడేడి? చాలా కాలం ఈ ప్రాజెక్టు ప్రస్తావనే రాలేదు. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణానికి శంకుస్థాపన తర్వాత దానికి నీరు ఎలా అందించాలనే సమస్య వచ్చినప్పుడు తిరిగి మన నేతలకు పోలవరం ప్రాజెక్టు విషయం గుర్తుకు వచ్చింది.

ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ ధాన్యానికి పుట్టిల్లు అవుతుంది. ఈ ప్రాజెక్టు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలకు చెందిన వేడు లక్షల ఎకరాలకు నీరందిస్తుంది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి కావలసినంత నీరు సరఫరా చేస్తుంది. కృష్ణా నదికి 80 శతకోటి మనపుటడుగుల నీరు అందిస్తుంది. అంతేగాక 420 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి దోహదకారి అవుతుంది.

ఇన్ని ప్రయోజనాలు ఉన్నా, ఈ ప్రాజెక్టు నిర్మాణం మాత్రం ప్రారంభం కావడం లేదు.

చివరకు అంజయ్య పుణ్యమా అంటూ 1981 మే నెలలో మాత్రం శంకుస్థాపన జరిగింది. అమ్మయ్య 30 సంవత్సరాలకు ఏదో విధంగా శంకుస్థాపన జరిగింది. ఇక ప్రాథమిక పనులు ప్రారంభమై నిర్మాణం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో ప్రఖ్యాత ఇంజనీర్ శ్రీ కె. ఎల్. రావు ఆటంబాంబు పేల్చారు. ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణానికి సూచించిన స్థలం సరైనది కాదంటూ ఆయన స్టేట్‌మెంట్ జారీ చేశారు. దాంతో అనేక అనుమానాలు తలెత్తాయి. దాంతో ప్రాజెక్టు నిర్మాణ ప్రాథమిక పనులు వాయిదా పడ్డాయి. చిత్రమేమిటంటే ఎంతో సంచలనం కలగజేసిన కె. ఎల్. రావు ప్రకటన కేంద్ర జల సంఘం చైర్మన్ శ్రీ ఆర్. ఘోష్‌కి తెలియనే తెలియదట. ఆయనే ఈ విషయం స్వయంగా పత్రికల వారికి చెప్పారు.

సామెతట పేర్కొన్న ప్రకారం అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైన ఏడెనిమిది సంవత్సరాలకు ఆరు వందల కోట్ల రూపాయల వ్యయంతో పూర్తవ్వాలి. కాని శ్రీ ఘోష్ (రాజమండ్రి విలేఖరులకు) చెప్పినదాని ప్రకారం దీని నిర్మాణం 15 సంవత్సరాలు పడుతుంది. సుమారు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఖర్చవుతుంది.

కేంద్రానికి 1981 డిసెంబర్ నాటికల్లా సమర్పించిన ప్రాజెక్టు నివేదికను అంజజేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు నివేదిక పంపలేదు. ప్రాజెక్టు నిర్మాణం అలస్యమయ్యే కొద్దీ నిర్మాణ వ్యయం పెరగడం, నిర్మాణ వ్యయం పెరిగే కొద్దీ నిధుల కొరత ఏర్పడి నిర్మాణం మందకొడిగా సాగడం మన ప్రాజెక్టుల విషయంలో సర్వ సాధారణమయి పోయింది.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం ఒక రాజకీయ అంశంగా మారే సూచనలు కలిపిస్తున్నాయి.

— సత్యనారాయణమూర్తి

తెలుగు భాషా భూషణుడు జాషువా

నిత్యం మనం వీట్లపేక అని వింటుంటాం. కాని కవిగారు ఎంత చక్కగా ఆ పదాన్ని ఉపయోగించారో చూడండి (చతుర్ముఖ శాస్త్రకేళి) అలాగే మరొక చోట వీట్లపేకను వర్ణిస్తూ ఇలా అన్నారు.

నాలుగు రంగులవాలు జాపులపాని
అదికాలభుక్తికి నాటపట్టు
గెలిపించి యోడించు కలుకునవ్వుల పిల్ల
కలహమ్మునకు నిండు కారణంబు.

వినుకొండలో చాలా కాలం మిడిల్ స్కూలులో తెలుగు పండితులుగా పని చేశారు. పంచమముడు కావడంతో గ్రామానికి చాలా దూరంగా ఒక గృహము నిర్మించుకున్నారు (చరమ దశలో వారే విక్రయించారు)

కవిగారు చక్కటి చమత్కారి. ఒకసారి తన మిత్రులొకరు, తిరువతిలంటకవులలాగ, మీరు, మీ మిత్రులు దీపాల పిచ్చయ్యశాస్త్రి, జంట కవులుగా పేరు ప్రఖ్యాతులు ఆర్జించమని సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని ఎంత చక్కగా చమత్కరించారో చూడండి.

నాపేరు ముందు విల్పం
బావందబియేమొ జాషువా పిచ్చలగున్
నాపేరు చివర నిల్పిన
శాపం బిడినట్లు పిచ్చజాష్వాలయ్యెన్

శృంగార విషయంలో కవిగారిది ప్రత్యేక బాణి.

ప్రియుడు ప్రియురాలి ఇంటికి చేరి పట్టమంచముపై పరుండిన ప్రియురాలి చెంత కూర్చొని, ఏదో చేయబోగా ప్రియురాలు "తాళు తాళు" అంటుంది. ఈ సంఘటనను కవిగారు శృంగారపరంగా ఎంత చక్కగా వ్రాశారో చూడండి.

తాళుము తాళుమంచొక విధంబున
నూరటపుచ్చజూతువె
న్నాళులు తాళుమందువు? మనంబులు
చెరువయైన పిదనీ
కాల విలంబనంబు సరకంబుకదా సఖీ!

కీలుగంటులో పూలు సుగంధమున్ దొరగిపోయిన ముద్దున తీపినిల్చునే

పోలికలు చెప్పడం కూడ ఒక ప్రత్యేకత. మోహమూరకొనదు, ముద్దుముద్దియ చెంత,

కవిత మంచిదైన గదలు తనువు
ఎదులబడ్డ వస్తువింపైన దైనచో
యూరకొనదు చిత్రకారికలము

కవిగారు "గిల్బులములో" తన సందేశాన్ని ఈశ్వరునకు గిల్బులు ద్వారా పంపిస్తూ, ఏ సమయంలో ఈశ్వరునకు సందేశం అందించడము మంచిదో ఈ క్రింది పద్యంలో తెలియ జేశారు.

ఆలయంబున నీవు ప్రేలాడువేళ
శివుని చెవి నీకు కొంత చేరువుగనుండు
మవునిఖగరాజ్ఞి, పూజారినేనవేళ
విన్నవింపుము నాదు జీవిత చరిత్ర

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెల్లవాడు బోయి నల్లవాడు వచ్చాడు అని ఆ రోజుల్లో పల్లెలలో అవడంపరిపాటి. కవిగారు వచ్చిన స్వాతంత్ర్యం ఏరకంగా ఉన్నదో వారి "నాకథ"పీటికలో ఈ రకంగా తెలిపారు.

"పరరాజ్యం పోయి, ప్రజారాజ్యమై
బాముకున్నది లేదు.
కొందరికి ప్రజారాజ్యంగా, కొందరికి
మజా రాజ్యంగా
కొందరికిక్కు దారాజ్యంగాతయారైంది."

ఆ కాలంలో "భారతి"మాసపత్రికలో తన పద్యాలు ప్రచురించి కవిగారికి పాతిక రూపాయలు విరాళంబుగా పంపినారని ఈ క్రింది పద్యంలో వర్ణించారు.

ప్రకటింపంబడెభారతిన్ దొలుత కర్మ
వ్యాసమై దారునా
ళ్లకు నీ పద్యము లింపు చేయగ
విరాళం బంపుచున్నారు పా
లిక రూపాయలు విశ్వదాతయని
యాంధ్రీ వ్రతికీనుం ము
ద్రికతో ద్రవ్యము నుత్తరం బొకటి
చేరెన్నాక నూహ్యాబుగన్.

ఈ రకంగా వ్రాయాలంటే ఎన్నో పద్యాలు. ఏ పద్యం చూసినా దానిలో ఏదో ఒక ప్రత్యేకత తొంగి చూస్తుంటుంది. ఆ ప్రత్యేకతయే ఆయనను, నవయుగ కవితా చక్రవర్తిగా నిలబెట్టనది. ఆ ప్రత్యేకతయే ఆయనను భాషా భూషణుడుగా చూపిస్తున్నది.

వి. హనుమయ్య.

యుద్ధకాండ

మూలి జోల పద్మనాభస్వామి

15వ సర్గ

బృహస్పతేస్తుల్య మతేర్వచస్త
న్నిశమ్యయత్నేన విభీషణస్య
తతోమహాత్మా వచనం బభాషే
తత్రేంద్ర జిత్ప్రాప్యత

యుధముఖ్యః 1

విభీషణుని మాటలు సావధానంగావిని ఆ సభలో ప్రక్కనే ఉన్న ఇంద్రజిత్తు ఇలాగిన్నాడు: అతడు అక్కడ ఉన్నవారికి ఎవరికిన్ని బుద్ధిగాని బల పరాక్రమాలుగాని తీసిపోయేవాడు కాడు. ప్రత్యేకించిచెప్పాలి. ఇంద్రజిత్తుబుద్ధికి బృహస్పతిఅని చెప్పదగిన విభీషణుడికి జవాబుచెప్పడానికి సిద్ధపడాలంటే అతని తెలివితేటలు ఏలాటివో గ్రహించవద్దు.

—: పిరికిమందు పెట్టకు :—

కిం నామ తే తాత కనిష్ఠ వాక్యం
అనర్థకంచైవ సుభీకరచ్చ
అస్మిన్‌కులేయోహి భవేన్నజాతః
సోఽపీదృశం నైవవదేన్న

కుర్యాత్ 2

పితృవ్యా! ఏమిటి నీమాట ఇంతపేల పంగాఉంది? పైగా అర్థంలేదు సరికదా భయంఅంటే తెలియనివారికి భయం పాఠం చెప్పేట్టుంది. నీ మనసులో ఉన్న భయాన్నికూడా బయటపెట్టుతూంది. పౌలస్త్యవంశములో పుట్టినవాడెవడూ యీలాటి మాటలనడు. అలాగే మన వంశమునందు పుట్టనివాడున్నూ యీలాటి నీచపుమాటలనడు. చెయ్యడు.

సత్త్వేనవర్యేణ పరాక్రమేణ
ధైర్యేణ శౌర్యేణ ది
(సాహసేన) తేజసాచ
ఏకః కులేఽస్మిన్ పురుషోవిముక్తో
విభీషణస్తాత, కనిష్ఠపుత్రః 3

బలము, పౌరుషము, పరాక్రమము, శౌర్యధైర్యాలు, ఇర్పము– అనే యీ గుణాలు ఇంతవరకు మన వంశములో ఏ ఒక్కడైనా లేనివారుండేరు. అంటే రూఢిగా గుణాలు సమృద్ధిగా ఉన్నవారే. ఇంతకాలానికి ఈ గుణాలలో ఒక్కటైనా లేని కనిష్ఠుడవు నేతిమీకాయలాటి పేరుగల నువ్వు ఒక్కడవు యీ పౌలస్త్యవంశములో పుట్టి వంశం పరువూ ప్రతిష్ఠా భ్రష్టంచేశావు.

[సశేషం]

దినఫలం

28-7-1982 శుక్రవారం

శక సం. 1904 శ్రావణం– 1

* మేషం : స్థితిగతులలో మీకు అభివృద్ధి కనిపిస్తుంది. జ్ఞాతులతో గొడవ కొందరకు రావచ్చు. కొందరకు నూతన వస్తుసేకరణకు అవకాశంగల దినం. వస్తువులుపోకుండా చూచుకోవాలి.
* వృషభం : గ్రహించండి. ధనాదాయంలో మాటకువిలువ పెరగటానికి పరులచేతినుంది రావలసిన ధనం చేతికందడానికి వీలున్నది.
* మిధునం మీతో చాలమంది యిది వరకు వివాదపడినవారున్నారు గదా! వారు యీదినం ఒకవేళ మీస్నేహం ఆశించవచ్చు. వ్యాపారంలో అనుకూలత వ్యవహారవిజయం చెప్పవచ్చు
* కర్కాటకం : సాహితీరంగంలో కళారంగంలో మీకు అవకాశాలుంటాయి. కొందరకు వ్యవహారంలో మేలు, వ్యాపారంలో అనుకూలతకు, మరికొందరకు సొంతవారిలో పేరుప్రతిష్ఠలకు అవకాశంగలదు.
* సింహం : అవకాశవాదులు వెంట బడుతారు. మీ తెలివితేటలు రాణించే అవకాశంకూడా లేకపోలేదు. ఇతరుల చేతనుండి చేరినధనం రాదినం అందే అవకాశంగలదు.
* కన్య : వదులవలన బంధువుల వలన, మిత్రులవలన జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరుతాయి. పోయినవస్తువులు గతికందే మార్గం ఉన్నది
* తుల : వ్యాపారంలో మీకు అనుకూలమనీ, వ్యవహారంలో విజయం సంభవమనీ. కొందరకు సదవకాశాలు లభించగలవనీ చెప్పవలున్నది..
* వృశ్చికం : మిత్రులవలన జరుగవలసినపనులు జరగటం. ఆదాయంలో అభివృద్ధి కనిపించటం. క్రయవిక్రయాలలో జరుగవలసినమేలు, ధనాదాయంకలుగుతుంది.
* ధనుస్సు: గ్రహించండి. మీ మీద అపవాదులురాగల అవకాశాలుకూడా లేకపోలేదు. వ్యాపారంలో సాటివారి పోటీ అధికమింపగలదు.
* మకరం : వ్యాపారంలో, వ్యవహారంలో క్రయవిక్రయాలలో లాంటి మార్గంఉన్నది. అధికారులవలన జరుగవలసినపనులు జరుగుతాయి గ్రహించాలి.
* కుంభం: కళాసాహిత్యరంగాలలో, కొందరకు వ్యాపారంలో అనుకూలత చేకూరగలదు మీతో సహకరించేవారూ, మేలుచేసేవారూ ధనాదాయం చేకూర్చేవారుంటారు.
* మీనం : అవకాశం. ఆదాయం, అన్నిరంగాలలో చేకూరగలవు. మీకు చిత్రరంగంలో అనుకూలం ఉంటే, నాటకరంగంలో పరిచయం ఉంటే సదవకాశాలు లభించగలవు. వ్యాపారస్థులకుకూడా అనుకూలత చేకూరగల దినమే.

విద్వాన్ కోటనిత్యానంగయ్యశాస్త్రి

పరిచయం

పి. ఎస్. ప్రసాదు

1982—83 సంవత్సరానికి హైదరాబాద్ స్టేట్ ఫిలిం చేంబర్ ఆఫ్ కామర్స్‌కి అధ్యక్షుడుగా శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ పి. ఎస్. ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ పరుచూరి ఎస్రప్రసాద్ జన్మస్థానం గుంటూరుజిల్లా. చెరాలిలాలాకా వడ్లమూడి. 1926మే 8న జన్మించిన శ్రీ ప్రసాద్ చెరాలి టవున్ హైస్కూలు, గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి, విశాఖపట్నం విశ్వవిద్యాలయ కళాశాలలో విద్య అభ్యసించి 1947లో బి.ఏ. ఆనర్ పట్టం పొందారు. ఆ రోజులలో విద్యార్థి కాంగ్రెస్ ముఖ్యులలో ఒకరు. 1956లో ఉస్మానియా న్యాయశాస్త్ర కళాశాలద్వారా ఎల్. ఎల్. బి. పట్టంపొంది, 1957 నుంచి 61 వరకూ న్యాయవాద వృత్తిని అవలంబించారు.

1956లోనే పరిస్థితుల ప్రభావంవల్ల శ్రీ నేషనల్ ఆర్ట్‌పిక్చర్స్ అనే ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ప్రారంభించి, 61తర్వాత పూర్తి గా వ్యాపారానికేఅంకితమైనారు. గత సంవత్సరమే కంపెనీ రజతోత్సవం జరుపుకున్నది.

విద్యాధికుడు, స్నేహశీలి అయిన శ్రీ ప్రసాద్‌కి మన ఫిలింపరిశ్రమలోని నిర్మాణ, సంపిణి, ప్రదర్శన విభాగాలు మూడూ సంఘటితంగా పనిచేసే విషయమై నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి.

రాష్ట్రంలో ఒకటికి మించి ఫిలించేంబర్లు వుండటంలో గల బాగోగుల గురించి మాట్లాడుతూ ఐకమత్యం నెమ్మది మీద నలుగురి సమ్మతితోసేసాధ్యమవుతుంది అన్నారుఆయన.

— ఎం. ఎస్. శర్మ

వేరే ప్రజా సేవ ఎందుకు ?

ఆర్యా మనది ప్రజాస్వామ్యం. ప్రజలనే ఎన్నుకోబడిన నాయకులు ప్రభుత్వం ఏర్పాటుచేసి ప్రభుత్వం నడిపిస్తున్నారు. అలాంటినాయకులకు కనీస పరిజ్ఞానమయినా ఉండాలి. ఏమి తెలియని అనామకులను గద్దెనెక్కిస్తే సక్రమమైనపద్ధతిలో వారెలా ప్రభుత్వాన్ని నడుపగలరు? మొన్నజరిగిన రాష్ట్రపతిఎన్నికల్లో 58మంది ఎం.ఎల్.ఏ. లటట్లు 12 మంది ఎం. పి లటట్లు చెల్లనివన్నవార్త వింటుంటే మన ప్రతినిధులు కొందరు ఎంతటి అవి పదవి విలువ తగ్గుతూ వచ్చింది. చివరికి డాక్టర్ చెన్నారెడ్డి నయితం హఠాత్తుగా గద్దెదిగవలసి వచ్చింది. శ్రీ అంజయ్య తొలగింపు ఈ పరిణామం ఎంత అడ్డులేకుండా సాగిపోతూ వచ్చిందో తెలిపే సంఘటన. శ్రీమతి గాంధి తెలుగువారికి అవమానం జరగలేదన్నారు. ప్రాంతీయ విభేధాలు తీవ్రంఅయి తెలుగువారు తమలో తాము పోట్లాడుకుని ఇతరుల హేళనకి గురి అయ్యారు. తమిళనాడులో కీ. శే రామరాజనాడారు బలాన్ని నాశనం చెయ్యటానికి శ్రీమతి గాంధి ద్రావిడ కళగాలతోనే పొత్తుకుదుర్చుకున్నారు. ఆ రాష్ట్రంలోని ద్రావిడ కళగాల మధ్య కూడా విభేదాలు వచ్చాయి. వీటిని తమ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని శ్రీమతి గాంధి ప్రయత్నిస్తున్నారు కాని కృతార్థులు కావటంలేదు. తెలుగు వారి సంగతి వేరు.

చెల్లని వోట్లు

ఆర్యా! రాష్ట్రపతి ఎన్నికలోకూడా సుమారు 68 చెల్లనివోట్లు వున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. వీటివిలువ చాలఎక్కువ. వోట్లు చెల్లకపోవుటకు రెండే రెండుకారణాలు కనిపిస్తున్నాయి.

ఒకటి :– వోటుహక్కును సరిగా వినియోగించుకోటం తెలియకపోవటం.

రెండు :– అనేక కారణాలవల్ల వోటుని కావాలని నిరర్థకపరచటం.

ఈ రెంటిలో ఏ కారణమైనా ఆ వోటరు, యీ సామాన్యఓటరును అవమానపరచినట్లు కదా! వెంటనే వారి వోటుహక్కును రద్దుపరచి, వారిపై ఖర్చుపెట్టబడిన ప్రతిపైసాను వారవద్ద రాబట్టుటలోఆందోళనచేయుటసామాన్య ఓటరు బాధ్యత.

తా॥ రామచంద్రరావు 21/660 వేమూరివారి మేడ, ఫ్రెంచిపేట, చిలకలపూడి పోస్టు, 621002

ఎన్నిక – విజయం

ఆర్యా! రాష్ట్రపతిగా శ్రీ జైల్‌సింగ్ ఎన్నిక కావటము ఆశ్చర్యముగాదు. మెజారిటీయుండి ఎన్నికయ్యారు; విజయము సాధించారనటము పొంపాటు. "అమ్మకు" తలఊపే నాయకులు యుండగా విజయము "ఘనవిజయ" మనిపించుకోదు. నేను నెహ్రూకుటుంబమునకు సేవకుడ్ని లేక అమ్మ పెద్ద పాలేరుయని అతిహేయమైన పల్లులు చిలికిపల్కులుగాపల్కె. ప్రజానాయకులుగల మనదేశములో ఆయన విజయము ఊహించినవిజయమే. మనము మారము మనముమారితేగాని మనలను పీల్చి పిప్పుచేస్తున్న (వి నాయకులు మారరు ప్రతినాయకులుఅవినీతిపరులే; ప్రజలసొమ్ము పీల్చుకు నీల్లకిందలెక్క.

అరిగెల బాబి, నడిపూడి వయా బండారులంక, (తూ. గో.) 533221

శ్రద్ధాంజలి

ఆర్యా! విప్లవ రచయితల సంఘ స్థాపకులు; ప్రజాకవి; కాదు విప్లవకవి శ్రీ చెబండరాజు ఆకస్మికమరణం విషాదంకలుగచేసింది.

కలం బలంతో నిరంకుశత్వాన్ని, అవినీతిని ఎదిరించిన శ్రీ చెబండరాజుకి మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఆయన లౌకికంగా మరణించినా ఆయన మా అందరిహృదయాల్లో చిరస్థాయిగా మిగిలియున్నారు....

తంగిరాల చక్రవర్తి, జి. ఎల్. దాస్, యువరచయితల సంఘం రపి లేశ్వరపురం, (కృష్ణా) 521246.

కోర్టు ఫీజులు

ఆర్యా, న్యాయవాదుల సలహా సంఘం సిఫారసు ననుసరించి కేంద్ర ప్రభుత్వం క్రిమినల్ కేసులకు. మనోవర్తి కేసులకు కోర్టుఫీజు మినహాయించటం ఎంతైనాముదావహం. కాని ఈ మినహాయింపు సివిలు కేసులకు వర్తింపచేయకుండా ఉండటం బాలా అవసరం. ఎందువల్లనంటే కయ్యానికి కాలుదువ్వే మనస్తత్వం గలవాడుకొందరు తమకు అన్యాయం జరగకపోయినా ఎదుటిపార్టీపై దావా వేసి వారిని అప్రతిష్ఠపాలు చేసే అవకాశంఉంది. కోర్టుఫీజుఉంటేనే గణాంకాలప్రకారం ఇన్నికేసులుపెండింగ్‌లో ఉంటే కోర్టు ఫీజు లేకపోతే యింకా యెన్ని సివిలు కేసులు పెండింగ్‌లో ఉంటాయో విజ్ఞులైన న్యాయవాదులను, కేంద్రప్రభుత్వాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. నిజంగా అన్యాయం జరిగినవారు న్యాయంకోసం పోరాడాలంటే ఈ కొద్దిఖర్చు భరించక తప్పదు. పైనపేర్కొన్న మన సత్తా గలవారి ఉత్సాహానికి కోర్టుఫీజు ఒక హద్దువంటిదని నా అభిప్రాయం

రాపర్ల సరస్వతి ప్రకాశరమణ, 21–136 బచ్చుపేట, మచిలీపట్నం– 521001.

ప్రజాకవి

ఆర్యా, మా అభిమాన ఆంధ్ర దిన పత్రికద్వారా అమరజీవి ప్రజాకవిగా ఎనలేని మన్ననలొందిన చెబండరాజు గారిని గూర్చి మాకుతెలియని ఎన్నో విషయాలు ఆయనమిత్రులు కళిలేశ్వర్ గారి వ్యాసాలద్వారా తెలుసుకొనగలిగాము. ఆయని తిరనివ్వయసు. బాధలకు గురయి అతిచిన్నవయసుననే పరమపదించటం విప్లవకవితా ప్రపంచానికి తీరనిలోటని చెప్పవచ్చును. ప్రజాకవి అమరులైనా విప్లవకవితల్లో విప్లవకాయిల గుండెల్లో నిండి జీవిస్తునే ఉండగలరు.

వై. చంద్రశేఖర రెడ్డి, రాసప్ప కాలనీ, నగరి– 517590.

మేడపాడులో

ఆర్యా మా ఊరిలో ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. ఇది పని చేసేదినాలు మీర్చారు. అంతేకాకుండా, ఇక్కడ ఇంగిలీషుమందులు సరసమయినధరలకి దొరకటంలేదు అధికాయిలు ఈ రెండు ఇబ్బందులనీ గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని మనవి.

పొన్నాడ ప్రసాద్. పి. సూర్యనారాయణమూర్తిగారి కుమారుడు మేడపాడు. వయా పాలకొల్లు (ప. గో.)

విశ్వనాథంగారు

ఆర్యా డా. యలమంచిలి శివాజీ శాసన సభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చినవారిలో కీ శే. లెన్నేటి విశ్వనాథంగారిని పేర్కొనక పోవటం శోచనీయం

ఉప్పులూరు పీర్రాజు శర్మ ప్ర జా. క., కైకలూరు (కృష్ణా) 521 333.

వ్యాసకర్తలకు రచయితలకు మనవి

* పరిశీలనార్థం మాకుపంపించే వ్యాసాలనిదివి దినపత్రికలో ఒక కాలమ్ దాటకుండా చూడాలి
* ఎంత క్లుప్తంగా వీలైతే అంత తక్కువ నిడివిగల వ్యాసాలు వ్రాసి పంపించడం మంచిది
* వ్యాసాలు, ఫొటోలు కూడా కలిపి ఫొటోల వివరాన్ని ఫొటోల వెనకనే వ్రాసి పంపాలి. విడివిడిగా పంపరాదు.
* సుదీర్ఘమైన వ్యాసాలు స్వీకరించడం సాధ్యం కాదు [సం.]

ప్రథమ బహుమతి రు. 20

న్యాయాధికారికి సవాల్

మేజర్ చక్రధర్‌రావు యుద్ధంలో చూపిన ప్రతిభకుగాను "వీరచక్ర" బిరుదాన్ని పొందిన వీరుడు. విలన్ చేతిలో చిక్కి తల్లి, చెల్లెలు, బావ ప్రాణాలు కోల్పోయిన సన్నివేశంలో అతడు పడినబాధ, ఆవేదన నా హృదయాన్ని కదిలించింది. ఆ తదుపరి అతడు "బొబ్బిలి పులి" పేరుతో దుర్మార్గులను ఎదుర్కొని అన్యాయాల్ని అణచడం ప్రేక్షకులలో కూడా ఆవేశాన్ని కలిగిస్తుంది. అతని భార్య మరణించడముతో అతని ఆవేశం మరింతగా విజృంభించటం, న్యాయాధికారిని నిలదీయటం వంటి సన్నివేశాలతో కూడిన ఈ సినిమా ఎంతో హృద్యంగా చిత్రించబడినది. ఈ సినిమా చూసిన ప్రతీ ఒక్కరికి న్యాయం చట్టం, నీతి వున్నాయా అన్పించి వాటి గురించి ఆలోచింప చేస్తుంది. ఈ చిత్రాన్ని మంచి చిత్రాల పట్టికలో లెక్కింపవచ్చు నన్పిస్తుంది. ఈ చిత్రంలో మేజర్ చక్రధర్‌రావుగా బొబ్బిలి పులిగా నటరత్న నటన హైలెట్. దాసరి తమ ప్రతిభను మరొకసారి నిరూపించుకున్నారు.

— కుమారి వై పద్మావతి,
కొత్తపేట.

ద్వితీయ బహుమతి రు. 15

ఒక మంచి తీర్పు

ఇది పెళ్లంటావాచిత్రంలో వతాక సన్నివేశంలో కోర్టులోనిలో పబ్లిక్ ప్రాసిక్యూటరు రాధదేతప్పని వాదించినపుడు, రాధ కోర్టువారితో తన కథ చెప్తు న్యాయానికి కళ్లులేవని తెల్పేబొమ్మని చూపిస్తూ ఆ కళ్లులేని న్యాయ్యంకన్నా కళ్లున్న ప్రజలతీర్పుని అర్థిస్తూ కోర్టులో విచారణ వింటున్నవారిని ఒక తల్లిగా, కోటుటువుగా నేనుచెప్పినవి విన్న మీరు న్యాయంచెప్పండి అన్న సన్నివేశం. న్యాయమూర్తి హత్యాప్రయత్నం నేరమేఅయినా అది ఆత్మరక్షణార్థం చేసినపనిగా విశ్వసిస్తూ రాధకు కోర్టుద్వారానే పుణ్యమూర్తికి విడాకులిప్పిస్తూ దీనికితో సంసారంచేయ దానికి అంగీకరిస్తూ తీర్పునిచ్చిన సన్నివేశం నాకు ఎంతోనచ్చింది. చిత్రం ఆద్యంతమూ చక్కగాఉంది.

— కె. జి. మోహన్,
కాకినాడ.

తృతీయ బహుమతి రు. 10

తండ్రి బాధ్యత

ఈ మధ్యకాలంలో విడుదలైనచిత్రాలలో "ప్రతిజ్ఞ" చిత్రంలోని ఒక సన్నివేశం నాకు చాలా బాగా నచ్చింది.

సత్యన్నారాయణ, బాకీతీర్చకపోగా తనమీదే చెయ్య చేసుకున్నాడనే కోపంతో కాంతారావును పూబిలోతోస్తాడు. అప్పుడు కాంతారావు భార్య తన కాపాడమని సత్యన్నారాయణ కాళ్ళుపట్టుకొని నిజమైన ఇల్లాలుగా ఎంతో బాగా నటించింది.

ఆత్మాభిమానంగల వ్యక్తిగా కాంతారావు చనిపోతూ ప్రజల రక్త మాంసాలతో కడుపు నింపుకొని బలిసే కామందులపై ప్రతీకారం తీర్చుకొనేవాడిగా తన కొడుకు తీర్చదిద్దమని భార్యకు చెప్తాడు. తండ్రిగా కనీసధర్మంతీర్చుకున్న అమరజ్యోతి కాంతారావు.

— పి. వి. రామారావు,
ఈపురుపాలెం.

ఆంధ్రపత్రిక

పాఠకులకొక విశేషకానుక

: మీ ప్రశ్నలకు :

శ్రీ దాసరి నారాయణరావు

: సమాధానాలు :

ప్రముఖ దర్శకులు, రచయిత శ్రీ దాసరి నారాయణరావు మా పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి అంగీకరించారు మీ ప్రశ్నతోపాటు ఈ దిగువ కూపను పూర్తిచేసి పంపాలి.

కత్తిరించాలి

ఆంధ్రపత్రికలో శ్రీ దాసరి సమాధానాలు

పేరు :.....

ఊరు:.....

శ్రీ దాసరి సమాధానాలు ఆంధ్రపత్రిక
గాంధీనగరం — విజయవాడ - 520003

ఉప్పుపండించే రైతులకష్టాలు

ఏ పదార్థమైనా రుచిగా వుండాలంటే ఉప్పు వేసితీరాల్సిందే. చిన్నపిల్లలు తినే ఐస్‌క్రీమ్స్‌లో కూడా ఉప్పు ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తోంది ఉప్పు పండించే రైతులు ఎటువంటిబాధలు అనుభవిస్తున్నారో, వారి నితిగతులు ఎలావున్నాయో తెలిసికుంటే ఎవ్వరికైనా కళ్ళుచెమర్చక మానవు.

ఉప్పు పండించేరైతు ముందుగా లైసెన్సులుతీసుకుని ఉప్పుపండించడం ప్రారంభిస్తాడు. పంట చేతికివచ్చిన తర్వాత రైతు లారీలద్వారా ఉప్పును ఐస్ ఫ్యాక్టరీలకు ఉప్పు వ్యాపారులకు విక్రయిస్తాడు.

ఉప్పు లైసెన్సుదారుడు తన తదనంతరం ఆ భూమిపైహక్కు తన వారసునికి వ్రాసియిస్తాడు లైసెన్సుదారుడు తనవారసునికి హక్కురాసి మరణించిన తర్వాత ఆ భూమి వారసునికి చెందినట్టుగా గెజిట్ అయిరావాలి. గెజిట్ కునంబంధించిన అన్నిహక్కులు జిల్లాకలెక్టరీ వారి కార్యాలయంలో వుంటాయి కానీ అక్కడివసివాళ్ళ నిర్లక్ష్యంవల్ల వారసుడు ఎన్నోచిక్కులకు లోనవుతున్నాడు.

గెజిట్‌లో వారసునిపేరు ప్రచురింపబడకపోతే ఇన్స్‌పెక్టర్ పంటపండనివ్వడు. పంటపండని పక్షంలో ఉప్పు పండించే భూమియొక్క మాళిగాలికి ఎగిరి ఉప్పుపండించే ఇతరరైతుల భూములపైపడుతుంది దీనివలన వారి పంటకు నష్టంవస్తుంది. పంట నష్టం రావడంతో ఇతరరైతులు గెజిట్‌లో పేరు ప్రచురించండని వారసుడ్ని తిడతాడు. మూడు, నాలుగు సంవత్సరాలు గెజిట్‌లో వారసునిపేరు ప్రచురణకాకపోతే వారసుడు అద్దెకు వేయిరూపాయిలుచొప్పున నష్టపోవాల్సివసుంది. గెజిట్‌లో వారసునిపేరు ప్రచురణ అయివచ్చినా రాకపోయినా వారసుడు మాత్రం పన్నులుకట్టాలి.

ఉప్పు పండించేం కొంతమంది రైతుల అభిప్రాయాలు :

"మా తండ్రిగారు నా పేరున ఈ భూమిని వ్రాసారు. మా నాన్న చనిపోయి రెండు సంవత్సరాలైంది. ఇంతవరకూ నా పేరు గెజిట్‌లో ప్రచురణ కాలేదు. ముందుగా నేను గల్లీ ఇన్స్‌పెక్టర్‌కి వంద రూపాయలు లంచం ఇచ్చాను. అప్పుడు గల్లీ ఇన్స్‌పెక్టర్ నా పేరు గెజిట్‌లో వేయవలసినదిగా జిల్లా కలెక్టరీ వారి కార్యాలయానికి నా పేరు పంపాడు. గల్లీ ఇన్స్‌పెక్టర్ నాలుగు నెలల్లో నా పేరు గెజిట్‌లో ప్రచురణ జరుగుతుందని చెప్పాడు. గల్లీ ఇన్స్‌పెక్టర్ నాలుగు నెలలేకాదు మరొక నాలుగు నెలలు గడిపోవడంతో అయన్ని 'నా పేరు గెజిట్‌లో ప్రచురణ అయి రాలేదేమి" అని అడిగితే అతను "నేను చేయవలసిన పని చేశాను. నువ్వు కలెక్టరీ ఆఫీసుకు వెళ్ళి కనుక్కో" అన్నాడు. కలెక్టరాఫీసులో బంట్రోతు దగ్గరనుండి గుమస్తా వరకు అందరూ నా దగ్గర డబ్బు తీసుకున్నారు. కానీ నా పని ఇంత వరకూ (21-6-82) జరగలేదు గెజిట్‌లో నా పేరు ప్రచురణ కాలేదు అనునాసరే నేను పన్నులు కడుతూనే వున్నాను" అంటూ తను అనుభవిస్తున్న బాధలు చెప్పాడు విశ్వనాథం.

మరొకరైతు రాజయ్య అభిప్రాయం: "పల్లెటూళ్ళలో భూముల్ని నమ్ముకుని బ్రతికే బదులు పట్నంలో కాయకష్టం చేసుకుని బ్రతకడం సులభం. ఒక్కొక్కసారి ఉప్పు గిరాకీ తగ్గిపోతుంది. ఇంతకు మునుపు లారీ యజమానులు మా దగ్గర తక్కువ డబ్బు తీసుకునేవారు కానీ ఇప్పుడు వారు చాలా ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారు. పట్నంలో ఉప్పు వ్యాపారస్థులు మా దగ్గర వీలయినంతవరకూ తక్కువ ధరకు ఉప్పుబస్తాలు కొంటారు అన్ని ఖర్చులుపోను మిగిలేది నున్నా".

ఉప్పు పండించే రైతుల కష్టాల్ని తెలుసుకుని వారి దగ్గర సరసమైన ధరకు ఉప్పు బస్తాల్ని కొనడం వ్యాపారులు అలవాటు చేసుకోవాలి.

— సోమశేఖరాచార్యులు

[నిన్నటి సంచిక తరువాయి]

32

పొలాల్లోగా నాప్రక్క ఒక మినీ బస్సు ఆగింది. అందులోంచి కొందరు విదేశీయులెవరో దిగి తమ వద్ద నున్న కెమేరాలతో కొన్నిఫొటోలు తీసుకోవటానికి వస్తూండడం నేను గమనించాను. ఆ బస్సుమీద పెద్ద పెద్ద అక్షరాలలో "గంగా - 77" అని వ్రాసి ఉంది. జెకోస్లొవేకియా నుండి వచ్చిన 'గంగా - 77' సాహసిక నౌకాబృంద సభ్యులు వీరేకాబోలని అనుకున్నా. వీరి సహచరులు ఇద్దరు సెప్టెంబరు 19న చమోలి దగ్గర పరంగతులైనన్నా నా మనిలో తక్కువమంది. తక్కిన ఇద్దరు వీరే కాబోలు అని అనుకున్నాను. కొన్ని ఫొటోలను వాళ్ళు తీసుకుని మౌనంగా కొండ దిగువ బాగానికి వెళ్ళగా నేను జీపులో కొండ ఎగువకు వెళ్ళా 'మాకేమి వ్రాసి ఉందో భగవంతునికే తెలియాలి' అని అనుకున్నాను

ఋషికేశ్ తర్వాత దేవప్రయాగ ముఖ్యమైనది. గోముఖ్ నుండి వచ్చే భాగీరథి, శతోపంథ్ నుండి వచ్చే అలకనందా - ఈ రెండూ సంగమించే చోటు ఇదే. "గంగ" అనే పేరు ఈ నదికి అసలు ఇక్కడ నుండే అరంభమవుతుంది. ప్రయాగ (అలహాబాద్) సంగమంలో స్నానం చేస్తే ఎంత పుణ్యమో ఈ సంగమంలో స్నానం చేసినా అంత పుణ్యమూ లభిస్తుంది అనే ప్రతీతి ఉంది. ఈసంగమం ప్రక్కనే ఒక పట్టణం అతి రమ్యంగా వ్యాపించి ఉంది. పట్టణం మధ్యలో రఘునాథ్‌జీ దేవాలయం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

పెద్ద పెద్ద శిలలపై ఇళ్ళు అవి ఎలా నిర్మించారా అని చూసేవారికి ఆశ్చర్యం కలుగుతుంది. ప్రాచీనకాలంలో దేవప్రయాగ సంస్కృత అధ్యయనానికి ముఖ్య నిలయంగా ఉండేది

నదీ సంగమంవద్ద దేవప్రయాగ ప్రజలు మాకు స్వాగతం పలికారు. మేమొక ఎత్తైన కొండ చేరాము. మాకు బాగా దిగువగా ఉన్న జనం నలుకల్లా కనిపిస్తున్నారు. అలాంటి జనసమూహాన్ని, మూడు నావల్ని, ఒయ్యారంగా నడిచే భాగీరథిలోనికి దూచుకొస్తున్న అల్లరి అలకనందను మా కెమేరాలతో చిత్రించాము. చాలా కాలంవరకు కలియక కలియక కలిసికొన్న ఇద్దరు చెల్లెళ్ళ కలయికలా ఆ నదీ సంగమం కనిపిస్తుంది. అలకనంద వైపుగా నావలు నడుస్తున్నాయి. మేము దేవప్రయాగ వద్ద ఆగిపోవ తలంచాము. చీకటి పడుకోంది. నిండు పున్నమి రాత్రిని దేవప్రయాగనదీ సంగమం దగ్గర గడిపాలని మాకు కోరిక.

26-9-77]

"రాత్రి నీ గురక వలన నిద్రలేదు" అని ఉదయమే నేను బి. జి. పె నేరారోపణ చేశాను. అయన మాత్రం తక్కువా, తనకు నిద్రలేక పోవటానికి నా గురకే కారణమని నా అస్త్రాన్ని నాకే ఎదురు త్రిప్పారు. రుద్రప్రయాగ చేరే వరకు మా ప్రయాణం సుగమముగానే సాగింది. కేదార్‌నాథ్ నుండి వచ్చే మందాకినీ, బదరీనాథ్‌నుండి వచ్చే అలకనందా - ఈ రెండు నదులు సంగమించే చోటులో రుద్రప్రయాగ ఉంది, విభిన్నంగా ఉండే మంచు వంటి చల్లని ప్రవాహాలు రెండూ ఒక దానిలో మరొకటి కలుస్తూ ఈ ప్రదేశంలో ప్రళయకాల ధ్వని తరంగాలను సృష్టిస్తున్నాయి. ఆ రెండు నదులు కలిసే చోటు పరిమితి వెంట్రుక వాసియే కాని ధ్వనిమాత్రం చెవులు బ్రద్దలయ్యేటట్లుంది. ఈ సంగమం దగ్గర దుర్గామాత కోలువబడిన చోటులో జగదంబాదేవి ఆలయమున్నది. పరమేశ్వరుడు అర్చింపబడిన చోటున రుద్రనాథ్‌జీ మరొక ప్రాచీన దేవాలయం కూడా ఉంది. ఇతిహాస ప్రకారం ఇది గాన కళ కోసం నారద మహర్షి ధ్యాన చేసిన ప్రదేశమట. శివుని కృపచే నారదమహర్షి గాన విద్యాకోవిదుడయ్యాడు. రెండు నదుల సంగమం మాదిరిగా రెండు మార్గాల కూడలి దగ్గర రుద్రప్రయాగ ఉంది. ఒక దారి బదరీనాథ్‌కు, మరొక దారి కేదార్‌నాథ్‌కూ వెళ్ళాయి.

రుద్రప్రయాగ చేరిన వెంటనే నేను బాగా ఎత్తైన ప్రదేశానికి వెళ్ళి బాగా దిగువగా ఉన్న నది వైపునకు కెమేరా ఉంచాను. రుద్రప్రయాగ నివాసులు, తైర్థికులు గుమిగూడి ఆ మార్గాన్ని ఆక్రమించారు. ఎక్కడ చూసినా జనమే. దాలా దూరప్రదేశాల నుండి కూడ కొంత మంది వచ్చారు.

ఇంకా వుంది |

WANTED

Wanted smart, young and energetic men & women to work as canvassors and to book subscriptions to Andhra Patrika Daily, Andhra Sachitra Vara Patrika and Bharati in Telangana districts. Remuneration according to the experience

Apply with full bio-data with in fortnight to

The BUSINESS MANAGER,
Andhra Patrika.
Vijayawada-3.

18 7 82 న విజయవాడ సహకార శిక్షణా కేంద్రంలో రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీ మంటా కృష్ణమూర్తి రాష్ట్ర సహకార యూనియన్ లెక్చరర్స్ సంఘానికి ప్రారంభోత్సవం జరిపిన పటి దృశ్యం.

బాపట్లలో శ్రీ జి. ఆనందరావుకు సన్మానం

బాపట్ల, జులై 22: బాపట్లతాలుకా ప్రభుత్వ వాల్గవ తరగతి ఉద్యోగులసంఘం అధ్యక్షుడు పదవీ విరమణ చేసిన శ్రీ జి. ఆనందరావును సన్మానించారు.

సభకు జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మీ నరసు అధ్యక్షత వహించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ ఎ. వి. కృష్ణారెడ్డి, యస్. జి. ఒ. సంఘ కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు, ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీ కత్తుల వెంకటేశ్వర్లు, డా. యన్. వి. చలపతిరావు ప్రభృతులు ప్రసంగిస్తూ శ్రీ ఆనందరావు గత 20 సంవత్సరాలుగా సంఘ అధ్యక్షులుగావుంటూ సంఘ పురోభివృద్ధికి, సంఘ భవన నిర్మాణానికి ఎనలేని సేవ చేశారని, అధికారులకు, చిన్న ఉద్యోగులకు మధ్య వారిధివలె వుండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేవారని చెప్తూ వారికి ఆశీస్సుల నంద చేశారు.

సంఘం తరుపున శ్రీ మునివల్లె శ్రీరాములు శ్రీ ఆనందరావును నూతనవస్త్రాలతో సత్కరించారు. వివిధ ప్రభుత్వకార్యాలయాలలోని వాల్గవ తరగతి ఉద్యోగులు ఉచితరీతి సత్కరించారు.

శ్రీ ఆనందరావు కృతజ్ఞతలు తెలియచేస్తూ సంఘ భవిష్యత్తుకు అన్ని విధాల సహకరించగలనని వాగ్దానం చేశారు.

శ్రీ యం. శ్రీరాములు వందన సమర్పణ చేశారు. (వి)

చిన్నా ప్రకటనకు ఖండన

విజయవాడ, జూలై 22 : రోడ్లు వెడల్పు పేరుతో ధనికుల ఇండ్లను వదిలి పేదల ఇండ్లను కూల్చారని, కాంగ్రెస్ నుపై శాసనసభ్యులు శ్రీ పోతిన చిన్న చేసిన ఆరోపణలు నిజంకాదని. అటువంటిది ఏదైనా జరిగితే ఎన్నికలపూర్వం జరిగిందనేది ప్రజలకు తెలుసునని. ఆయన చేసిన ఆరోపణలు నిరాధారమైనవైతే శాసనసభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని కార్పొరేటర్లు శ్రీ కె. సుబ్బరాజు, శ్రీ మందాపు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో సవాలు చేసారు.

గుర్రపు డెక్క నిర్మూలనకు రు. 16 లక్షలు కేటాయింపు

కొత్తపేట, జులై 22 : తూ. గో. జిల్లా కొత్తపేట తాలూకాలోని, గోరింకల మురుగు కాల్వ పలివెల—పల్లిపాలెం మధ్య గల రోడ్డు బ్రిడ్జి వద్ద ఆంధ్రప్రదేశ్ డ్రయినేజిబోర్డు అధ్యక్షుడు శ్రీ మంతెన వెంకట సుబ్బరాజు కొబ్బరి మొక్కలు, యూకలిప్టస్ మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమం జరిపారు.

ఆయనతో డ్రయినేజి సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. శ్రీనివాసరావు, ఎడిషనల్ ఆసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం మొదలగువారు మొక్కలు నాటారు. మొత్తం 3వేల మొక్కలను డ్రయినేజీ స్కీమువారు ఈ ఉత్సవాలలో నాటదలిచారు.

సి.రామచంద్రపురం నుంచి, పైనతేయ గోదావరి కలిసేచోట ఈ మురుగు కలుస్తోంది. అంత పొడవునా రహదారి బాట నిర్మించమనీ, మురుగు నీరు పారుదలకు తూములు, కట్టలు నిర్మించమని, గుర్రపు డెక్కను తొలగించమని రైతులు కోరారు.

తూర్పు గోదావరి జిల్లాలో మురుగు కాలువలపై వాలాచోట్ల వంతెనలు త్వరలో నిర్మాణం కాబోతున్నారుని శ్రీ సుబ్బరాజు అన్నారు. ఉభయగోదావరిజిల్లాలలోని మురుగు కాలువలలో దట్టంగా పేరుకు పోయిన గుర్రపు డెక్క, నాచు, తూటు కాడలను తొలగింపుకు రు. 16లక్షలు ప్రత్యేకంగా కేటాయించారని తెల్పారు.

రైతులు, పంచాయతీలు సహకరిస్తే ఎక్కువ మొత్తాలు అవసరమయ్యే పనులను డ్రయినేజి బోర్డు చేపడుతుందని శ్రీ సుబ్బరాజు అన్నారు. మురుగు పారుదల అభివృద్ధి పనుల కొరకు ఈ ఏడాది రు. 8 కోట్లు ప్రతిపాదనలను బడ్జెట్‌లో రూపొందించారని అన్నారు.

రాష్ట్రంలో ఇంత వరకూ రూ. 69 కోట్ల రూపాయలు ఖర్చు చేసారని తెల్పారు, ఈ కార్యక్రమములో కొత్తపేట డిగ్రీకాలేజీ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ కె. సత్యనారాయణ విద్యార్థి బృందం పాల్గొన్నారు.

శ్రీ సుబ్బరాజు అనంతరం కొత్తపేట తాలూకా పుల్లేటికుర్రు గ్రామంవద్దగల అప్పర్ కౌశిక మురుగు కాలువపై అక్టోబరు రెండువేలతో నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవం జరిపారు. దీని వలన అనేక పల్లె ప్రాంతాలవారికి సదుపాయం లభించింది.

నిడదవోలు రోడ్ల మరమ్మత్తు

నిడదవోలు, జూలై 22: నిడదవోలు పురపాలక సంఘ సమావేశము అధ్యక్షులు శ్రీ చిన్నము వెంకన్న అధ్యక్షతను జరిగింది. సభ్యులందరూ హాజరైనారు.

గత సమావేశములో లీప్ర దుమారం లేపిన నీటిబోది సవరించిన అంచనా మంజూరు చేయటకు శ్రీ అల్లూరి సత్యనారాయణ విజ్ఞప్తి చేయగా శ్రీ అవుజల్ బలపరిచారు. ఆ అంచనా ఆమోదం పొందింది.

నిడదవోలు మెయిన్ రోడ్డు గాంధి బొమ్మ వద్ద నుండి, పోలీసు స్టేషనువరకు బాగుకు 34,400, గాయత్రి రోడ్డు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రు. 31,300 లతోను బాగుచేయుటకును, ఆ మొత్తము మంజూరు చేశారు. స్టేషను నుండి ఆఫీసు వరకు మార్జిను పెంచుట కయ్యే ఖర్చు 84,200 మంజూరుచేస్తూ పదరు మొత్తం ప్రభుత్వమును గ్రాంటుగా యివ్వవలసినదిగా కోరారు. రాయలచెర్వు నుండి యర్నగూడెం రోడ్డువరకు బైపాస్ రోడ్డు వేయుటకు దానికయ్యే ఖర్చు ప్రభుత్వమును గ్రాంటుగా యిప్పించ కోరుట కున్ను తీర్మానించారు.

బియ్యపు పుంత రోడ్డు నిర్మించుటకు 134 వేలు మంజూరు చేశారు.

గ్రామమంతయూ సర్వే చేయించి అన్ని చోట్లా వున్న ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేపట్టాలని, ఒక్క మెయినురోడ్డులోనే చేపట్టుట భావ్యంకాదన్న డా. సత్యనారాయణ సూచనను సభ్యులందరూ బలపరిచారు.

ప్రముఖ యాత్రాస్థలమైన పట్టిసీమలో లైట్లు వేయించవలసినదిగా కోరిన శ్రీ రాంపల్లి రామారావు కోర్కెపై అధికార్లను కోరుకూ తీర్మానించారు.

పమగ్ర మంచినీటి పథకంకు యల్. ఐ. సి. నుండి 10 లక్షల అప్పుకు దరఖాస్తు పంపవలసినదిగా విశాఖ యస్. యి. సూచన మేరకు దరఖాస్తు చేయుటక తీర్మానించారు.

వర్షాలలో ప్రతిపక్షంలోని శ్రీ యిమ్మన్నేని శేషగిరిరావు, మాగాపు సత్యం, రంగావజ్జల, రవి, కానూరు అప్పారావుగార్లన్పు, అధికార పక్షం తరపున డా. చామర్తి సత్యనారాయణ, శనివారపు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు శ్రీ మాదాసు పట్టాభిరామయ్య పాల్గొన్నారు. (ం)

ఆంధ్రచిత్రవారపత్రిక

6-8-82తేదీ సంచిక

వటి మేనత

7 కథలు

★ టు మేడమ్ విత్ కం
★ గోవిందా
★ ఆదర్శం కోసం
★ ప్రేమ చేసిన నిర్ణయం
★ వజ్రరేఖ
★ పరిభ్రమణం
★ కడుపు నిండిన బేరం

3 సీరియల్స్

★ మనసు కథ
★ ధర్మో రక్షతి రక్షితః (ప్రారంభం)
★ కాలం కరిచాక

వ్యాసాలు, శీర్షికలు: దర్శపదం, సినిమా, హిందీచిత్ర విశేషాలు, డాక్టర్ సలహాలు బొమ్మల మహాభారతం, తొలి అడుగు, కాన్వెంటు చదువులు మొదలవి.

అంచనాలను మించిన కాంట్రాక్టులు: టెండర్ల రద్దుకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జులై 22.

శ్రీశైలం కుడి కాలువకు సంబంధించి మిడ్డికిందనాల డిపాజిట్‌కు పిలిచిన టెండర్లలో అంచనా వ్యయానికి మించి చాలా ఎక్కువగా ఖర్చు చూపించారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కావనవలిలో అంగీకరించారు. డిపాజిట్ 14 వ కిలోమీటరు నుంచి 15.100 కి. మీ. వరకు తవ్వకానికి ఆహ్వానించిన టెండర్లలో ఖర్చును ఒక వంక అంచనా వ్యయం కన్నా 77 శాతం, మరోదానికి 45 శాతం, ఇంకోదానికి 33 శాతం అధికంగా చూపించారని ఆయన తెలిపారు.

సి. పి. ఐ. సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య అడిగిన ప్రధాన ప్రశ్నపై సమాధానమిస్తూ ఈ విధంగా ప్రశ్నలకు జవాబిస్తూ, రానున్న సంవత్సరాలలో రాష్ట్రం పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని తియ్యాలు చేసిన వ్యయం అంచనాలకు మించి తవ్వకం ఖర్చుకు దీన్ని కల్పిస్తూ టెండర్లు పిలిచారని చెబుతూ, ఈ టెండర్లను రద్దు చేయిస్తామని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు.

ఖర్చు ఎక్కువ చూపించి టెండరు స్వాహా చేయడానికి వీలుగా అధికారులు కుట్రపన్నే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల అసెంబ్లీలో పొంగులేటి సత్యనారాయణ తెలిపారు. అధికారులు ఇలా ఎందుకు చేస్తారని ప్రశ్నించగా, ఖర్చు ఎక్కువ చూపించి టెండరు దక్కించుకుంటే 1971 అక్టోబరులో మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య కంటాక్టరుపని చేశారు.

కుడికాలువ 13.600 మీ. నుంచి 15.600 కి మీ వరకు తవ్వకానికి రు. 490 లక్షలు అవసరమని ఆయన తెలిపారు.

అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం అనుసరించిన ప్రాథమికపై ఆధారపడి రేటు నిర్ణయించారని, గట్టి రాయి అగిలితే ఖర్చు ఇచ్చుకుని, డబ్బు తినవద్దనేది అధికారుల దురుద్దేశమని శ్రీ ఓంకార్ అన్నాడు.

తవ్వకం పని కాంట్రాక్టర్ల చేత జరిపించాలా, వర్కర్స్ కార్మికుల కార్పొరేషన్ చేత జరిపించాలా అనేది నిర్ణయిస్తామని. అవకతవకలకు ఆస్కారం లేకుండా పనులు పూర్తి చేయిస్తామని ముఖ్యమంత్రి అన్నాడు.

శ్రీశైలం కుడి కాలువ నిర్మాణానికి మొత్తం రు. 220 కోట్ల వ్యయం అంచనా వేశారని, టెండర్లు నిర్ణయించిన ఐదేళ్లలో నిర్మాణం పూర్తి అగలదని చెప్పారు.

కేంద్ర వాటర్ కమిషన్ అనుమతికి ఎదురుచూడకుండా పని కొనసాగిస్తూ అవసరాల ఖర్చుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మొదటి సంవత్సరం రు 115 లక్షలు ఖర్చుకు చేసిందని అన్నారు 1982.83 సంవత్సరానికి రు. 15 లక్షలు మంజూరు చేశామని చెప్పారు కుడి కాలువకు 1971 అక్టోబరులో మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య శంకుస్థాపన చేశారు.

కుడికాలువ 13.600 మీ. నుంచి 15.600 కి మీ వరకు తవ్వకానికి రు. 490 లక్షలు అవసరమని ఆయన తెలిపారు.

అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం అంగీకరించిన విధంగా శ్రీశైలం కుడి కాలువతోపాటు ఎడమకాల్వ నిర్మాణం, కుడికాలువ ఎడమపాయల నిర్మాణంకూడా చేపట్టాలని శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ తైపారిరెడ్డి (జనతా), శ్రీ ఎల. శ్రీ నివాసరావు (ఇం కాం.) కోరగా. అవి ఇక సమావేశం తీర్మానాన్ని తమ ప్రభుత్వం ఆమోదించాలా అనేది నిర్ణయిస్తామని శ్రీ వెంకట్రామ్ హామీ ఇచ్చారు.

శ్రీశైలం రిజర్వాయర్‌లో వచ్చే ఏడాదికల్లా నీరు నింపితే ఎడమ కాలువ కోసం రెగ్యులేటర్ నిర్మించడం అసాధ్యం కాగలదని. అత్యవసర ప్రాతిపదికపై నిర్మాణం ప్రారంభించాలని శ్రీ తైపారిరెడ్డి కోరగా ఎడమ కాల్వ నిర్మాణానికి దీర్ఘావధిని సాగుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

కాలువవల్ల నల్లమల అభయారణ్యం దెబ్బతింటుందనే అభిప్రాయం అభివృద్ధి రాష్ట్రాలోనివున్నా, దత్రాపు సాగిస్తున్నామని చెప్పారు. రెగ్యులేటరీ నిర్మాణానికి మూడున్నర కోట్ల వ్యయం అంచనా వేశారని, దీనికి కేటాయించడం కూడా సాధ్యం లేకుండా కేటాయిస్తామని తెలిపారు.

రాష్ట్రపతికి విందు: కరెంట్ బంద్

న్యూఢిల్లీ, జులై 22:

హైదరాబాదు హౌస్‌లో బుధవారం రాత్రి రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఇతర కేంద్ర మంత్రులు అంతా విచ్చేసి కూర్చుని ఉండగా విద్యుత్ సరఫరా ఉన్నట్టుండి ఆగిపోవడంతో అక్కడ చీకటి అలముకుంది. తరచు దేశరాజధానిలో ఇది మామూలే అయినా ప్రముఖులకు ఇలా అనుభవానికి రావడం ఇదే మొదటిసారి.

ప్రధాని కేంద్రమంత్రులు, ఇతర ప్రముఖులు అంతా విందుకు కూర్చోగానే సరిగా 7.50 కి అక్కడ అంధకారం అలముకుంది. ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా లిఫ్ట్ పనిచేయకుండున్న పెట్టె మీదుగా విందు జరిగే హాలుచేరుకోవాల్సి వచ్చింది. పెద్దలకోసం సిద్ధంగా ఉంచిన ఆహారం చల్లారిపోకుండా ఉంచేందుకు ఎలక్ట్రిక్ హాట్ కేసులకు బదులు గ్యాస్‌ను ఉపయోగించారు. 7.50 కి నిలిచిపోయిన విద్యుత్ సరఫరా 8.50 దాకా తిరిగి రాలేదు. ఆ తర్వాతే విందును వడ్డన ఆరంభమైంది. ఇదేదో పెద్దల విందులో ఇలా జరిగింది గనుక అది వార్త అయింది కాని, రాజధాని పౌరులకు ఇది నిత్యానుభవమే. గతరాత్రి నగరంలో పలుప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ఒకే భవనంలో నాలుగు పాఠశాలలు

వరంగల్, జులై 22:

వరంగల్‌లో పాఠశాలలకు స్వంత భవనాలు లేక ఒకే భవనంలో నాలుగు పాఠశాలలు నడుస్తూ విద్యార్థులను గోరాలం వంపులపలే కూర్చో పెడుతున్నట్లు తెలిసింది

అద్దె భవనాలలో కొన్ని స్కూళ్ళలో పాఠశాలలు, మరుగుదొడ్లు సరిగ్గాలేక విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వరంగల్, హనుమకొండలో 22 హైస్కూళ్ళు 18 ఎల్పీ ప్రైమరీ స్కూళ్ళు, 28 అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు వున్నాయి ఇందులో 10 తరగతి వరకు ఉన్న స్కూళ్లకు ప్రభుత్వ భవనాలు హనుమకొండలో మూడు, వరంగల్‌లో రెండు మాత్రమే వున్నాయి. మధ్యతరగతి హైస్కూళ్లలో ఒక్క భవనంలో హైస్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు రెండు కలిపి హైస్కూళ్ళు గిర్మాజిపేట హైస్కూళ్ళు, నూనెగుళ్ళ హైస్కూల్ షిఫ్ట్ పద్ధతిలో నడుపబడుతున్నాయి. ఇందులో చదువుకొనే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నట్లు తెలిసింది. ఉస్మాన్ బజార్ యు పి. యు. స్. లో కూడా విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిసింది. ఒక్కొక్క స్కూళ్ళలో విద్యార్థులు తక్కువగా ఉండే ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్నట్లు, విద్యార్థులు ఎక్కువ ఉండి ఉపాధ్యాయులు తక్కువ ఉన్నట్లు తెల్పింది. దీనికి కారణం ఆయా గ్రామాలు ఎప్పుడో చేసిన మార్పులు ఇప్పటి ఎలక్షనీయిలు గమనించక పోవడం అలాగే ఆయాలు వరదబడుతున్నాయని కొన్ని ప్రాంతాల్లో దెప్పు చేసిన పేరుతో మరోచోటికి పంపే వరకు, వారిస్థానంలో ఎవ్వరూ నియమించనందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందువల్ల విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపకుండా ప్రయివేటు స్కూళ్లలోచేర్పేందుకు ఎగబడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపత్సరాలకి సేకరిస్తే, ఇతర ఖర్చుల నిమిత్తం ఇచ్చే డబ్బు బిల్లు ఎలిజిబిల్ స్కూళ్ళకన్నా చాలాతక్కువగా ఉన్నాయి. చిలా ఎలిజిబిల్ స్కూళ్ళకు పంపత్సరానికి రు 1200 లు ఉంటే ప్రభుత్వ స్కూళ్లకు రు 400 ఉన్నట్లు దీని వల్ల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. (సం)

కడపజిల్లాలో ముద్దాయిలు ఏళ్లతరబడి విచారణ లేకుండా జైళ్లలో మగ్గుతున్న స్థితి

(రీగల్ కరస్పాండెంట్)

హైదరాబాదు జులై 22:

కడప జిల్లాలో అనేక హత్యా నేరాలలో ముద్దాయిలు విచారణ లేకుండా ఏళ్ళతరబడి సబ్ జైళ్ళలో మగ్గుతున్న పరిస్థితిపట్ల రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె పున్నయ్య ఆందోళన వ్యక్తం చేసారు.

ఆరెను అయిన నాటినుంచి 16 నెలలుగా జైలులో ఉన్న ముద్దాయిల తరపున బెయిలుపై విడుదలను కోరుతూ దాఖలు చేసిన రెండు దరఖాస్తులపై న్యాయమూర్తి తీర్పు చెప్తూ రాజ్యాంగం 21 వ అధికరణ ప్రకారం ముద్దాయిపై శీఘ్ర విచారణ ప్రాథమిక హక్కుగా గుర్తింపు అయిందనీ, అందువల్ల ఎలాంటి నమంజసమయిన వ్యవధిని మించి జైళ్ళలో నిర్బంధించరాదనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సుప్రీంకోర్టు తీర్పునుఉటంకిదానిని ప్రస్తావించి సమంజసమయిన వ్యవధి అంటే సెషన్స్ కోర్టుకు నివేదించబడిన తర్వాతి ఒక ఏడాదిలోగా విచారణ ప్రారంభం కావడం అన్నారు.

కడప, కర్నూలు జిల్లాలో యిలాంటి కేసులు ఎన్నో ఉన్నాయనీ సమంజసమయిన వ్యవధిలో పిటిషన్ విచారణకు తీసుకోవడం సెషన్స్ జడ్జీలకు సాధ్యం కాదనీ ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అయితే సెషన్స్ జడ్జీలకుగల చిక్కులు కారణంగా ముద్దాయిల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే వీలు లేదన్నారు. ఇలాంటి సందర్భాలలో సెషన్ కోర్టుకు వచ్చి ఏడాది దాటి విచారణ ప్రారంభం కాకపోతే, ముద్దాయిలను బెయిలుపై విడుదల చేసే అధికారం సెషన్స్ జడ్జికి ఉందన్నారు.

తమవద్ద కేసులు పేరుకుపోతున్న కారణంగా సెషన్స్‌జడ్జి యీ విషయాన్ని హైకోర్టు దృష్టికి తేలాలని అప్పుడు అదనపు సెషన్స్ జడ్జీలకోసం ప్రభుత్వంపై హైకోర్టు ఒత్తిడితేగలదనీ న్యాయమూర్తి శ్రీ పున్నయ్య పేర్కొన్నారు. అవసరాన్నిబట్టి ప్రభుత్వం అదనపు సెషన్స్‌కోర్టులను ఏర్పాటు చేయవలసిన్నదన్నారు. ప్రభుత్వం అదనపు కోర్టులను నెలకొల్పకపోతే ఏడాదికి పైబడి విచారణ లేకుండా ఉన్న ముద్దాయిలను జామీనుపై విడుదల చేయడం మించి సెషన్స్ జడ్జికి గత్యంతరం లేదన్నారు.

మైపల్లి గ్రామంలో దోపిడీ

కడప, జులై 22:

మైపల్లి గ్రామంలోని ఒక ఇంటిలో దొంగలుపడి రు 15 వేల విలువ చేసే బంగారు ఆభరణాలు, బట్టలు దోచుకున్నారు.

దొంగతనానికి ముందు దొంగలు ఈ గ్రామంలోని ట్రాన్స్ ఫార్మర్ స్విచ్ ఆఫ్‌చేశారని తెలిసింది.

డి. ఎస్. పి. శ్రీ ఎం. ఎ. రామకృష్ణ దోపిడి జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. (సం)

జెట్ ఫైటర్ విమానాల తయారీకి అమెరికాతో ఒప్పందం

న్యూయార్కు జులై 22:

తమ అమెరికా పర్యటనలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ భారతదేశానికి కొత్తతరం జెట్‌ఫైటర్ విమానాల తయారీకి ఒప్పందం కుదరవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అభిప్రాయపడ్డారు.

చెన్నతోనూ, అమెరికాతోనూ, లేక పరదేశంలోనూ భారత్ స్నేహం చేయడానికి రష్యాలో జరగనున్న మైత్రి ఒప్పందం అనడానికి కాంతం కిషిందర్ దని "పరేడ్" పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అన్నారు.

అమెరికా ప్రజలకు అద్భుతవరకుత్తు ఈ అభిప్రాయంలేదుగాని అమెరికా ప్రభుత్వం మాత్రం నూటికి నూరు పాళ్ళు భారతదేశ స్నేహం చేయండి లేక పోతే మీకు మాకు వ్యతిరేకులన్న మాటే అన్న అభిప్రాయంలో ఉందన్నారు. అయితే మేడుమాత్రం అమెరికాకు వ్యతిరేకులం కామని ఆమె స్పష్టం చేశారు.

పదేళ్ల తర్వాత మొదటిసారిగా వచ్చిన మంగళకరమయిన ప్రధాని అమెరికా పర్యటన ప్రారంభం కాబోతుంది. ఇది ఇరువురి మధ్యా మరింత మైత్రిని మరో మైత్రిని మరింత పెంచడానికి ఇది నాందిగా అని అమెరికా ఆశిస్తున్నారు.

ఈ రెండు దేశాలనడుమ కొత్త మైత్రి ఏర్పడుతుందనడానికి ఎఫ్-5బి జెట్ ఫైటర్ విమానాలను అమెరికాలో కలిపి భారత్‌లో తయారు చేసే ప్రాజెక్టు గురించి చర్చలు జరగనుండటమే ఒక సూచన మేలోనే ఈ విషయంపై చర్చలు జరపడానికి నార్త్‌రాప్ కార్పొరేషన్‌కు లీగల్ అనుమతి ఇచ్చారు. ఇదే ఖరీదైన్ స్వాస్థ్యకర సహాయమీద భారత ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది.

శ్రీమతిగాంధీ ఇక్కడికి వచ్చినప్పుడు ఆయుధాల ఉత్పత్తి అమెరికా సహకారం గురించి కూడా చర్చించగలరని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రపంచానికి సిద్ధాంతపరంగా అంతర్జాతీయ వ్యవహారాలు ఆర్థిక వ్యయసంబంధాలు రెండుదేశాల మధ్య విభేదాలు ఎక్కువగానే ఉన్నాయని ప్రధాని అన్నారు. అయితే అమెరికా కోరేదల్లా అమెరికాలో పరదేశహానే నని చెప్పారు.

భారతీలో ప్రజాస్వామ్య పరిరక్షణతో తాము కృతనిశ్చయులై ఉన్నామని ప్రధాని చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయలేదన్న మిషతో భారత్‌కు శుద్ధి చేసిన యురేనియంను అమెరికా సప్లయి చేయక పోవడం భారత్ అధికారులకు కష్టం కలిగిస్తే, అమెరికా విదేశాంగ విధానాన్ని తరచూ భారత్ విమర్శించడం రష్యాతో సన్నిహిత మైత్రి నెరపుతూ, అదేశం నుంచి ఆయుధాలు కొనడం అమెరికాకు రుచించని విషయమై పోయింది.

పాకిస్తాన్‌తో అమెరికా మైత్రి వెనకసి వంతి మాత్రాన భారత్‌తో కూడా స్నేహంగా ఉండాలని ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

మంత్రి చౌదరికి సభాపతి మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22:

తెలిసిన సమాచారం కావనపక్షం తెలంగాణకి విరాకరించినందుకు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ వి. వి. చౌదరిని శాసనసభ సభాపతి శ్రీ ఈశ్వర్ రెడ్డి గురువారం మందలించారు.

యాదగిరిగుట్టలో అతిథిగృహాల గురించి ఇం. కాం. సభ్యుడు శ్రీ ఎం. జి. కృష్ణ అడిగిన ఒక ప్రశ్నపై జనరాజకీయ వాయకుడు శ్రీ జైపాల్ రెడ్డి ఒక ఉపప్రశ్నవేస్తూ, యాదగిరి గుట్ట దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఇటీవలే అధికారులు జరిపిన దాడిలో దేవస్థానం వస్తువులు పట్టుబడాయని. అని ఏ వస్తువులో చెప్పవలసిందని కోరారు. ఈ విధంగా పట్టుబడిన కార్యనిర్వహణాధికారిని బదిలీ చేస్తే, అతను 'నన్నే' తెప్పుకున్నాడని శ్రీ జైపాల్ చెప్పారు.

శ్రీ జైపాల్ ప్రశ్న అసలు ప్రశ్నకు అసంబద్ధంగా, సందర్భోచితంగా లేదని చెబుతూ, కార్యనిర్వహణాధికారి పట్టుబడిన విషయం తెలుసునని. అయితే ఆ సమాచారం తాను చెప్పబోనని శ్రీ చౌదరి అన్నారు

దీనికి శ్రీ ఎం. ఓంకార్ (మార్క్సిస్టు) తీవ్ర అభ్యంతరం చెబుతూ, ఉపప్రశ్న సందర్భోచితమా అనేది నిర్ణయించవలసింది మంత్రికాదని, సభాపతి నిర్ణయించాలని అన్నారు. మంత్రి వ్యాఖ్య అసందర్భంగా, అనుచితంగా వుందని అన్నారు. పలుమార్లు ప్రతిపక్ష సభ్యులు వరుసగా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లు లేవనెత్తగా, మంత్రికి మద్దతుగా అధికారపక్ష సభ్యులు కూడా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లు లేవనెత్తారు.

మంత్రి తనకు తెలిసిన సమాచారం చెప్పనని తిరస్కరించడం సభా హక్కులకు భంగకరమని శ్రీ కె. గోవిందరావు (కమ్యూ), శ్రీ ఎన్. రామనరేడి (మా). శ్రీ పి. జనార్దన రెడ్డి (లోక్) అక్షేపించారు.

మంత్రివ్యాఖ్య సభకు అగౌరవమని, దీనిపై నోటింగ్ ఇవ్వాలని మార్క్సిస్టు పక్షం నాయకుడు శ్రీ పి. సుందరయ్య కోరారు. ఉప ప్రశ్న లైనదీ, కానిదీ తాను నిర్ణయించాలని, మంత్రి కాదని, తెలిసిన సమాచారం చెప్పడానికి నిరాకరించడం సబబు కాదని శ్రీ ఈశ్వర్ రెడ్డి మందలించారు.

'యాక్టింగ్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22:

శాసనసభ సభావతి స్థానంలో శ్రీ ఈశ్వర్ రెడ్డి కూర్చో లేకుండగా, ఆక్టింగ్ (తాత్కాలిక) స్పీకర్ వచ్చారని ప్రకటించడంపట్ల జనతా పక్షం నాయకుడు శ్రీ జైపాల్ రెడ్డి అభ్యంతరం చెప్పారు.

గురుకారం సభ ప్రారంభం కాగానే శ్రీ జైపాల్ రెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ, ప్రతిరోజూ ఆక్టింగ్ స్పీకర్ అనే విచిత్ర శబ్దం వినడానికి భరించ వుందని అన్నారు. ఆక్టింగ్ అనే మాట ఇంగ్లీషు భాషా లోపం వలితమని ఆ భాషను క్షమించి వేయాలని ఇం.కాం. సభ్యుడు శ్రీ హెచ్. సత్యనారాయణ అన్నారు.

'మిమ్మల్నేమని పిలవాలో తెలియడం లేదని శ్రీ జైపాల్ రెడ్డి అనగా. సభావతి బద్ధతి పర్యవసించే ఉపసభావతిగా తన హోదాను శ్రీ ఈశ్వర్ రెడ్డి వివరించారు. ఇలా ఎంతకాలం అనాలోచితంగా వుండాలని శ్రీ జైపాల్ అడిగారు. "నేనెలా చెప్పగలను? ముఖ్యమంత్రిని అడిగండి" అని తాత్కాలిక సభావతి అన్నారు.

మానవభంగాల నివారణకు ప్రభుత్వ చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22:

మానవభంగాలకు పాల్పడే వారు జీవితంలో తరిగి అటువంటి నేరాలకు పాల్పడకుండాను, వారిని చూసిన వారు కూడా అటువంటి నేరాలు చేసేందుకు భయపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంకట్రాం హెచ్చరించారు.

మానవభంగాలను అరికట్టేందుకు హైదరాబాదు, రాష్ట్రంలోని ఇతరచోట్ల పోలీసు పహారాను ఉధృతం చేసినట్లు ముఖ్యమంత్రి గురువారం శాసనసభలో చెప్పారు.

సభావిజ్ఞాపనలోని 329 వ విజ్ఞాపన క్రింద చిత్తూరు పట్టణంలో గత నెల 29వ తేదీన అయిదుగురు పేరుమోసిన రౌడీలు ఒక స్త్రీపై మానవభంగం చేసిన విషయాన్ని ప్రయత్నులు సి. హెచ్. విఠల్ రెడ్డి, పూల సుబ్బయ్య, కె. గోవిందరావు, డి. చిన్నమల్లయ్య, పద్మారంగారావు ప్రస్తావించారు.

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా గొల్లపాలెంవద్ద ఈనెల 10 వ తేదీన 10 మంది వ్యక్తులు నలుగురు అమ్మాయిలను సామూహిక మానవభంగం చేసిన విషయాన్ని సర్వశ్రీ ఎం. వెంకయ్య నాయుడు, కె. సత్యనారాయణ, పి. శోభనాద్రీశ్వరరావు, విఠల్ రెడ్డి, చిన్నమల్లయ్యపూల సుబ్బయ్య శ్రీమతి ఎం. స్వరాజ్యం. శ్రీమతి జి. ధనసూర్యావతి ప్రస్తావించారు.

రాష్ట్రంలో తరచుగా జరుగుతున్న మానవభంగాలపట్ల సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తూ, ఈ నేరాలకు పాల్పడేవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తారు.

గొల్లపాలెంవద్ద జరిగిన సంఘటనకు ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రాం సమాధానమిస్తూ నిందితులందరినీ అరెస్టు చేయటం జరిగిందనీ, నిందితులు ఏ రకంగా శిక్షనుండి తప్పించుకోకుండా చర్యలు తీసుకొంటామని వారి విషయంలో ప్రశ్నే లేదని స్పష్టంచేశారు. ఈ సంఘటనలో మానవభంగం అనవాళ్లు వున్నట్లు వైద్య పరిశోధనలో వెల్లడైందని ఆయన చెప్పారు. ఈ దాడులకు బలైన అమ్మాయిలకు విద్యా విషయకంగా, ఆర్థికంగా ప్రభుత్వం వీలైన విధంగా సహాయపడగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

చిత్తూరు సంఘటనపుగూర్చి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి జూన్ 29న సంఘటన జరిగినట్లు నివేదిక వచ్చిందన్నారు. లెంగికచర్య జరగలేదని దిప్యూటీ కలెక్టర్ సర్టిఫికేట్ జారీ అయిందనీ, అయితే యీ విషయమై అభిప్రాయం తెలపడానికి ప్రభుత్వం తిరిగి సంప్రదించి చెప్పారు.

మానవభంగాలను అరికట్టడానికి తీసుకొనే చర్యలలో ప్రభుత్వంలో లోపముందని, ప్రభుత్వం తీట్టదిట్టమైన చర్యలు తీసుకొంటుందని ఆయన చెప్పారు.

చిత్తూరు సంఘటనపై శ్రీ విఠల్‌రెడ్డి మాటాడుతూ వేలసంఖ్యలో మానవభంగాలు జరుగుతున్నాయనీ, నేరస్థులను జాతీయ భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మాన్యవత్వాన్ని కోల్పోతున్న మనుషులను అడువు పెయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదని శ్రీ చిన్నమల్లయ్య పేర్కొన్నారు.

బహిరంగంగా మానవభంగం జరిగితే జరగలేదని డాక్టర్ సర్టిఫికేట్ తెలపడం శోచనీయమనీ, ఆ అధికారిపై చర్య తీసుకోవాలని శ్రీ విఠల్‌రెడ్డి కోరారు.

ఈ విషయమై తిరిగి అభిప్రాయం తెలపవలసిందిగా కోరడం జరిగిందనీ, అధికారి తప్పుగా ప్రవర్తిస్తే చర్య తీసుకొంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

గొల్లపాలెంవద్ద జరిగిన సంఘటనపై శ్రీ భవనాద్రీశ్వరరావు మాటాడుతూ, రెండవటం సినిమా చూసివెడుతున్న నలుగురు అవివాహిత బాలికలను పట్టపగటికాండమంటి దాడాపు 3-4 గంటల సేపు ఒకరితర్వాత ఒకరు ఘోరాతిఘోరంగా మానభంగం చేయడం శోచనీయమన్నారు. ఈ నేరానికి పాల్పడిన దుర్మార్గులను తిరిగి కఠినంగా శిక్షించాలని కోరారు.

శ్రీమతి స్వరాజ్యం రాష్ట్రంలో స్త్రీలపై అత్యాచారాలు తీవ్రస్థాయికి చేరాయన్నారు. అనామానంపై అరెస్టుచేసిన వ్యక్తులను పోలీసులు స్టేషన్‌లలో చావగొడుతున్నారనీ, అయితే స్త్రీలపై అత్యాచారాలకు పాల్పడినవారిని పోలీసులు ఒక్కరి దెబ్బ కొట్టినపాపాన పోలేదని విమర్శించారు.

శ్రీమతి ధన సూర్యావతి నదిమందిదుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.

మానవభంగాలను అరికట్టేందుకు పత్రికా ప్రచారం కార్యక్రమం ప్రభుత్వానికి ఉందా! లేదా! అని శ్రీ పూలసు బ్బయ్య విగ్గదీసి అడిగారు. తరచుగా జరుగుతున్న మానవభంగాలు నాగరికతా ప్రమాణానికి తలవంపులనీ, ఇటువంటి నేరాలు చేసే వారిపై గూండా చట్టం ప్రయోగించాలని ఆయన సూచించారు.

ఈ విషయంలో ఉదారత్వం వహిస్తే నేరాలు పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని శ్రీ విఠల్ రెడ్డి అన్నారు.

శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంఘటనలో నలుగురు మైనర్ బాలికలేగాక, వివాహితులైన స్త్రీలుకూడా మానంగానికి గురయారనీ. అయితే పరువుకు భయపడి చెప్పుకోలేక పోతున్నారని అన్నారు. ఈ దారుణానికి గురైన బాలికల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం కల్పించాలని కోరారు.

రాష్ట్రంలో రోజురోజుకు మానభంగాలు పెరిగిపోతున్నాయనీ, ఆ నేరాలు చేసేవారికి చట్టంపట్ల, పోలీసుల పట్ల భయం పోయిందనీ, వారికి భయం పోవటానికి కాంక్రీటుమేమిటో ప్రభుత్వం ఆలోచించాలని శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు. ఈమధ్య నగర పోలీస్ కమీషనర్ సెలిబ్రిటీల్‌లో మాట్లాడుతూ నేరాల సంఖ్య తగ్గిందని ఒక ప్రగల్భం చెబుతుండగా, నగరంలో నాలుగు దోపిడీలు జరిగాయని ఆయన చెప్పారు. మానభంగాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని శ్రీ నాయుడు కోరుతూ, ఈ సంఘటనలో బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మానవభంగాలకు పాల్పడిన నేరస్థుల చేతులకు బేడీలు వేసి చుట్టుప్రక్కల 20 గ్రామాలలో తిరిగి ఊరేగించాలని శ్రీ విఠల్‌రెడ్డి సూచించారు.

సభ్యుల సూచనలు మనసులో ఉంచుకొంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

రోడ్లు, బస్సు సౌకర్యంలేని గ్రామాలు

గుత్తి, జులై 22:

రాకెట్లపై ఖండాంతరాలకు కూడా వెళ్లగల్గుతున్న ఈ కాలంలో కనీసం బస్సు సౌకర్యానికైనా నోచుకోని గ్రామాలున్నాయంటే ఆశ్చర్యమే. గుత్తి తాలూకాలోని పశ్చిమ ప్రాంతంలో శంకరబండ వడ్డర గ్రామాలకు బస్సు సౌకర్యం అటుంచి కనీసం పండ్లు పడిచే బాటలు కూడ సరిగాలేవు.

1934లో ఈ ప్రాంతంలో జెమ్ వర్తిస్తులు ఏర్పడగా అనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఫ్యామిన్ రోడు క్రింద వేయించిన బాటల అనవాళ్ళుమాత్రం ఉన్నాయి. కాని అర్ధ శతాబ్ది గడచినా నాటి పరిస్థితి పట్టించుకొన్న నాథుడు లేడు. వరికి ఆహారం పదకంక్రింద అప్పటర్చుట కొద్దికొద్దిగా పని జరిగింది కాని పూర్తి రోడ్డు నిర్మాణం జరుగలేదు.

వీధాలలోని లోపాలు నిర్లక్ష్య వైఖరి. స్వార్థపరుల వంకుచిత రాజకీయాల నడుమ ఆ ప్రాంత ప్రజలు రవాణా సౌకర్యాలు లేక నలిగిపోతున్నారు. నామమాత్రంగావున్న ఫ్యామిన్ రోడ్డును బాగు చేయించి ప్రయాణ సదుపాయం కల్పించవలసినదిగా శంకరబండ వడ్డర గ్రామాల ప్రజలు అర్థిస్తున్నారు.

ఈ రోడును బాగు చేయించి, గుత్తి మండి కొత్తపల్లి, లచ్చాన్‌పల్లి, ఓబుపురం కొంగన పల్లి, ముదకల పెంటగుండాల, దోనలడికి, తిప్పాపురం మీదుగా గుంతకల్లుకు బస్సులు నడిచే ఏర్పాటు చేయవలసిందిగా జిల్లాకలెక్టర్ పట్టాలు శ్రీ శ్రీరాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

బుడ్డాయపల్లిలో 37 గుడిసెలు దగ్ధం

కడప, జులై 22:

చెన్నూరుకు సమీపంలోని బుడ్డాయపల్లిలో ఘటివలఅగ్నిప్రమాదం సంభవించగా 37 గుడిసెలు 8 గడ్డివాములు దగ్ధమయాయి. ఈ ప్రమాదంలో రు 75 వేల ఆస్తికి నష్టం వాటిల్లినట్లు అంచనా.

పొయ్యిలో నుంచి పిల్చురవ్య తడిక మీద పడినందువల్ల ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలిసింది. అగ్నిప్రమాద అధికారి శ్రీ డి. గోపాలరెడ్డి తమ సిబ్బందితో వచ్చి మంటలను ఆర్పివేశారు. (కం)

ఇరాక్ చమురు ఫ్యాక్టరీలపై ఇరాన్ విమాన దాడులు

టెహరాన్, జులై 22:

ఇరాక్ చమురు ఫ్యాక్టరీలపై ఇరాన్ విమానాలు బాంబులువేశాయి. పతితంగా పెద్దగా నష్టం సంభవించిందని టెహరాన్ రేడియో ప్రకటించింది.

ఇరాక్ రాజధానిపై రెండు ఇరాన్ ఫాంటమ్ విమానాలు వెళ్లాయని వాటిలో ఒకదాన్ని కూల్చివేయడం జరిగిందని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఇరాక్ విమానాలు ఇరాన్ పట్టణాలపై దాడులు జరిపాయని, అందుకు ప్రతీకారంగా